RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.



Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 100 పేజీలు: 08 బుధవారం24సెప్టెంబర్2025



## అందరితో చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తా

ప్రజా గొంతుక డెస్క్ కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణికి ఉన్న గనులను తెరవాల్సి ఉంది. సింగరేణి విషయంలో రాజకీయం జోక్యం ఉండొద్దని కార్మికులు కోరుతున్నారు. సింగరేణి బెల్ట్ మొత్తం కాంగ్రెస్ నాయకులే గెలిచారు. కార్మికులకు మంచి చేయకపోగా...రౌడీయిజం చేస్తున్నారు. తెలంగాణ ప్రజలు అన్ని గమనిస్తున్నారు. ఇలాగే చేస్తే కాంగ్రెస్ మళ్లీ గెలవదు. సరైన సమయంలో కాంగ్రెస్‌కు కచ్చితంగా బుద్ధి చెబుతారు. జాగృతి భవిష్యత్ కార్యాచరణ ఏంటన్నది సింగరేణి కార్మికులు నిర్ణయించాలి. నా ఒక్కరి కోసం ఏ నిర్ణయం తీసుకోను. అందరితో చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తా' అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత స్పష్టం చేశారు.

## త్వరలో తల్లికి వందనం

ప్రజా గొంతుక డెస్క్ మండలిలో మంత్రి నారా లోకేశ్ కీలక ప్రకటన చేశారు. 'తల్లికి వందనం' పథకం కింద 66,57,508 మంది విద్యార్థులకు రూ.15 వేల చొప్పున సాయం అందిస్తున్నామని తెలిపారు.ఇంకా అర్హులుంటే తప్పకుండా వర్తింపజేస్తామన్నారు




## 71వ జాతీయ చలనచిత్ర పురస్కారాలు..



ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రపతి చేతుల మీదుగా ఈ అవార్డులను ప్రదానం చేశారు. నటుడు మోహన్‌లాల్ దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు అందుకున్నారు. అలాగే, షారూఖ్ ఖాన్ ఉత్తమ నటుడి అవార్డు అందుకున్నారు. ఉత్తమ నటి అవార్డు అందుకున్నారు రాణి ముఖర్జీ.కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జాతీయ చలన చిత్ర అవార్డుల్లో జాతీయ ఉత్తమ తెలుగు చిత్రంగా నందమూరి బాలకృష్ణ నటించిన భగవంత్ కేసరి నిలిచింది. బెస్ట్ యాక్షన్ డైరెక్షన్, స్టంట్ కొరియోగ్రఫీ - హనుమాన్, బెస్ట్ యానిమేషన్ విజువల్స్, గేమింగ్ అండ్ కామిక్ - హనుమాన్, బెస్ట్ లిరిక్స్ - బలగం (ఊరు పల్లెటూరు పాట), బెస్ట్ స్క్రీన్ ప్లే - సాయి రాజేష్ నీలం(బేబీ), బెస్ట్ ప్లే బ్యాక్ సింగర్ - రోహిత్, బెస్ట్ చైల్డ్ ఆర్టిస్ట్ - డైరెక్టర్ సుకుమార్ కుమార్తె సుకృతి వేణి(గాంధీ తాత చెట్టు), ఉత్తమ నటులుగా షారుఖ్‌ఖాన్(జవాన్), విక్రాంత్(12వ ఫెయిల్), జాతీయ ఉత్తమ నటిగా రాణి ముఖర్జీ, జాతీయ ఉత్తమ చిత్రం- 12వ ఫెయిల్ నిలిచాయి. వీరందరికీ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతులు మీదుగా అవార్డులను ప్రదానం చేయనున్నారు.


# మేడారం మహాజాతరకు నిధులివ్వండి

## కుంభమేళాకు వేలకోట్లు మేడారంకుఎందుకుఇవ్వరు..

ప్రజా గొంతుక డెస్క్ కుంభమేళాకు వేలకోట్లు ఇస్తున్న కేంద్రం, ఆదివాసీ కుంభమేళా మేడారం జాతరకు ఎందుకు నిధులు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. మేడారం మహాజాతరకు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని కోరుతున్నానని అన్నారు.ఆనాడు పాలకులు సమ్మక్క సారలమ్మ ఆలయ అభివృద్ధిపై వివక్ష చూపారని సీఎం రేవంత్ ఆరోపించారు. సమ్మక్క సారలమ్మ ఆశీస్సులతో ఆనాడు తాను ఇక్కడినుంచే పాదయాత్ర మొదలుపెట్టానని గుర్తుచేశారు. 2023 ఫిబ్రవరి 6న ఈ గడ్డపై నుంచి తెలంగాణకు పట్టిన చీడ, పీడను వదిలించేందుకు అడుగులు వేశామన్నారు. ఆదివాసీలు ఈ దేశానికి మూలవాసులు అని సీఎం అభిప్రాయపడ్డారు.రాతి కట్టడాలు ఎప్పటికీ చరిత్రకు సాక్ష్యాలుగా నిలిచిపోతాయన్న సీఎం రేవంత్.. అందుకే సమ్మక్క సారలమ్మ అభివృద్ధిలో రాతి కట్టడాలే నిర్మిస్తామని తెలిపారు. మహా జాతర నాటికి భక్తులకు అసౌకర్యం కలగకుండా పనులు పూర్తి చేస్తామని సీఎం హామీ ఇచ్చారు.మహాజాతరకు మళ్లీ వస్తాఈసారి జాతరను గొప్పగా చేసుకుందామని సీఎం తెలిపారు.



## కోర్టులు రికవరీ ఏజెంట్లు కావు



ప్రజా గొంతుక డెస్క్ బకాయిల మొత్తాన్ని వసూలు చేయడానికి కోర్టులేమీ రికవరీ ఏజెంట్లు కావు. న్యాయవ్యవస్థ దుర్వినియోగాన్ని అనుమతించబోం" సుప్రీంకోర్టు మంగళవారం తీవ్ర వ్యాఖ్యలు చేసింది.సివిల్ వివాదాలను క్రిమినల్ కేసులుగా మార్చే ధోరణిపై అసహనం వ్యక్తంచేసింది.

## గత ప్రభుత్వంలో అరాచకాలు..



ప్రజా గొంతుక డెస్క్ హోంమంత్రి అనిత మాట్లాడుతూ, గతంలో అమరావతి రైతులపై అనేక కేసులు పెట్టారని, వాటికి లెక్క కూడా లేదని అన్నారు. రాజధాని ప్రాంత రైతులు శాంతియుతంగా నిరసనలు తెలిపినా, వారిపై అక్రమంగా కేసులు పెట్టి వేధించారని ఆమె ఆరోపించారు.గత ప్రభుత్వం తనపై కూడా అట్రాసిటీ కేసు పెట్టిందని హోంమంత్రి అనిత గుర్తు చేసుకున్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం24 సెప్టెంబర్2025



## చినుకు పడితే రోడ్లన్నీ గుంతల మయం. సంవత్సరాలు

# గడుస్తున్నపట్టించుకోని అధికారులు

తరిగొప్పుల మండలం ప్రజా గొంతుక ప్రతినిధి జనగామ జిల్లా తరీగొప్పుల మండలం కేంద్రం నుండి అక్కరాజుపల్లి %-% పోతారం వెళ్లే మార్గంలో కొన్ని సంవత్సరాలుగా రహదారి అత్యంత ప్రమాదకరమైన స్థితిలో ఉంది. వర్షాకాలం రాగానే రోడ్డు గుంతలు మరింత పెరుగుతున్నాయి. వర్షపు నీటి ప్రవాహంతో రహదారి పూర్తిగా కోతకు గురై, ప్రయాణం చేసే వాహనదారులు, పాదచారులు తీవ్ర ప్రమాదానికి గురయ్యే పరిస్థితి ఏర్పడింది. అయినప్పటికీ ఇప్పటివరకు సంబంధిత శాఖలు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. నిత్యం ఇదే దారిలో అధికారులు, రాజకీయ నాయకులు ప్రయాణిస్తున్నప్పటికీ పట్టించుకోకపోవడం గమనార్హం. ఈ సమస్యను తక్షణమే పరిష్కరించకపోతే ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లే అవకాశం ఉంది. కనుక వెంటనే గుంతలు పూడ్చి, రహదారి మరమ్మతులు చేసి ప్రజల ప్రయాణం సాఫీగా సాగేలా చూడాలని ఇక్కడి ప్రజలు కోరుకుంటున్నారు.

# బతుకమ్మ అంటే తెలంగాణ సాంస్కృతిక ప్రతీక..గాలీ సంపత్ యాదవ్



మేడ్చల్ రూరల్ జిల్లా, ప్రజా గొంతుక ప్రతినిధి దమ్మాయిగూడ మున్సిపాలిటీ, ఆదిత్య నగర్ కాలనీలోని 2వ.రోజు అటుకుల బతుకమ్మ సంబరాలలోభాగంగా:- దమ్మాయిగూడ బిజెపి కార్యదర్శి కాట్రగడ్డ నవ్య ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ ఆటపాటల సంబరాలులో ఉత్సాహంగా పాల్గొన్న మహిళమణులు.మొదటి బహుమతిగా పెద్ద బతుకమ్మ చేసిన సోదరీ సుచరిత గెలుచుకోవడం జరిగింది. రెండవ బహుమతి ఆటపాటలలో చురుకుగా పాల్గొన్న కవిత సోదరీమణి గెలుచుకోవడం జరిగింది. ఈ బహుమతులు బిజెపి మేడ్చల్ జిల్లా సీనియర్ నాయకులు గాలి సంపత్ యాదవ్ సహకారంతో ప్రైస్ డిస్ట్రిబ్యూషన్ చేయడం జరిగింది.బతుకమ్మ అంటే తెలంగాణ సాంస్కృతిక ప్రతీక మేడ్చల్ జిల్లా బిజెపి నాయకులు గాలి సంపత్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి నిలువెత్తు నిదర్శనంగా సాంప్రదాయ సౌందర్యానికి ప్రతిరూపంగా సంస్కృతిక వైభవానికి ప్రత్యేకగా జరుపుకునే పూల పండుగ బతుకమ్మ అని మేడ్చల్ జిల్లా నియోజకవర్గ ప్రజలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ. బతుకమ్మ పాటలలో మహిళల కష్టసుఖాలు, ప్రేమ, స్నేహం, బంధుత్వం, ఆప్యాయతలు, భక్తి, భయం ఉంటాయి. భూమికి, నీరుకు, మానవులకు మధ్య ఉండే సంబంధాలను తెలియజేసే పూల పండగగా కూడా చెప్పవచ్చును చరిత్ర లిఖించని ఎన్నో కథలు బతుకమ్మ పండుగ వెనకాల ఉన్నవి ఈ సందర్భంగా ఆదిత్య నగర్ కాలనీ వాసులకు మహిళా తల్లులందరికీ, అక్కాచెల్లెళ్లకు ప్రతి ఒక్కరికి మరొక్కసారి బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ సందర్భంగా దమ్మాయిగూడ మున్సిపాలిటీ భాజాపా పార్టీ అధ్యక్షులు తోట నరేష్ పటేల్ , కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్ దమ్మాయిగూడ అధ్యక్షులు ముప్పరామారావు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో దమ్మాయిగూడ బిజెపి నాయకులు.కాట్రగడ్డ నవ్య, బిలకంటి ధర్మేందర్, చక్రపాణి, పద్మావతి, కాలనీవాసులు తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# ధన్వంతరి జయంతి సందర్భంగా ఉచిత వైద్య శిబిరం





నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: సెప్టెంబర్:23ఆయుర్వేదానికి మూల పురుషుడు ధన్వంతరి జయంతి సందర్భంగా ఆయుష్ డిపార్ట్మెంట్ నల్లగొండ హెడ్ క్వార్టర్ ఆయుర్వేద డిస్పెన్సరీ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎనిమిది తొమ్మిది వార్డుల ప్రజలకు ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరన్ని వార్డు మాజీ కౌన్సిలర్ బిజెపి రాష్ట్ర నాయకుడు పిల్లి రామరాజు యాదవ్ ధన్వంతరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ధన్వంతరి మానవజాతికి ఆయుర్వేద జ్ఞానాన్ని అందించారని అందుకే, వైద్యులు మరియు ఆయుర్వేద రోగులు ఆయుర్వేద వైద్యాన్ని నమ్ముతారని, ఆయుష్ డిపార్ట్మెంట్ ద్వారా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి ప్రజలకు యోగ పట్ల అవగాహన కల్పించడం ఎంతో అభినందనీయమని అన్నారు. ఆయుర్వేద చికిత్స ద్వారా అనేక దీర్ఘకాలిక రోగాలు నయమవుతాయమని, గతం గతంలో దేశమంతా వనికించిన కరోనా లాంటి రోగాలను ఆయుర్వేద చికిత్స ద్వారా పూర్తిగా తరిమికొట్టారని అన్నారు. సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుహాసిని సోలోమన్ మాట్లాడుతూ ఆయుర్వేదము ఆరోగ్యం యోగ గురించి ప్రజలకు వివరిస్తూ ఇంట్లో ఉండే ప్రకృతి వైద్యం పట్ల అవగాహన కల్పించారు. పురాతన కాలం నాటి నుంచి ఆయుర్వేదం కు ఎంతో ప్రాధాన్యత ఉన్నదని అన్నారు. ఈ శిబిరంలో సుమారు 250 మంది కి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిపిఎం కే కళ్యాణ్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రుచిత, ఫార్మసిస్ట్ మారబోయిన చంద్రయ్య, యోగ ఇన్స్ట్రక్టర్లు మంజునాథ్, శ్రీ వాణి, సింగం ప్రవీణ్, కేబి ప్రసాద్, కోమల, వైష్ణవి, అర్జున్ తదితరులు పాల్గొన్నారు



# నిబంధనలు గాలికి, ట్రాఫిక్ రోడ్డుపైకి

ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 23 కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం ఆర్టీసీ బస్టాండ్ వద్ద ట్రాఫిక్ సమస్యలు పట్టణ ప్రజలకు నిత్య నరకంగా మారాయి. ముఖ్యంగా భద్రాచలం, ఖమ్మం, మణుగూరు వంటి రద్దీ మార్గాల నుండి వచ్చే వాహనాలకు ఈ సమస్య మరింత ఎక్కువై, ప్రయాణికులు, బస్సు డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల ఈ సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని ప్రజలు మండిపడుతున్నారు.బస్టాండ్ ప్రధాన ద్వారం వద్ద ఆటోలు అడ్డంగా నిలిచిపోవడం, డ్రైవర్లు టీ బ్రేక్‌ల పేరుతో రోడ్డు మధ్యలోనే ఆటోలను ఆపివేయడం వంటి బాధ్యతారాహిత్య చర్యలు ట్రాఫిక్ సమస్యకు ప్రధాన కారణం. అంతేకాకుండా, బస్టాండ్ ముందు ఉన్న హోటళ్ల వద్ద ద్విచక్ర వాహనాలు అడ్డదిడ్డంగా పార్క్ చేయడం వల్ల బస్సులు బస్టాండ్‌లోకి వెళ్ళడానికి, బయటికి రావడానికి మార్గం లేకుండా పోతుంది. ఈ దుర్భరమైన పరిస్థితి వల్ల ప్రయాణికులు నడుచుకుంటూ లోపలికి వెళ్లడానికి కూడా అష్టకష్టాలు పడుతున్నారు. ఇది ప్రజల ప్రాణాలను ప్రమాదంలో పడేసే తీవ్రమైన సమస్యగా మారింది.. ట్రాఫిక్ నియంత్రణ చేయాల్సిన పోలీసులు, నిబంధనలు అమలు చేయాల్సిన ఆర్టీసీ అధికారులు ఈ సమస్యను పరిష్కరించడానికి తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.బస్టాండ్ మూలమలుపు వద్ద నిరంతర పర్యవేక్షణ, ఆటోలు, ద్విచక్ర వాహనాల కోసం ప్రత్యేక పార్కింగ్ స్థలాల ఏర్పాటు, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## కల్యాణలక్ష్మి,షాది ముభారక్ చెక్కులను పంపిణీ చేసిన

# కార్మిక మైనింగ్ ఉపాధి శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి





ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా మందమర్రి మంగళవారం కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి బి వన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 82 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసినారు అనంతరం మాట్లాడుతూ గత పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో అక్రమ కేసులు,అక్రమ అరెస్ట్ లతో కేసీఆర్ రాచరిక పాలన సాగించిండు.60 వేల కోట్లు అప్పును 8 లక్షల కోట్ల అప్పుల రాష్ట్రంగా కేసీఆర్ మార్చిండు.8 లక్షల కోట్ల అప్పు కు 5 వేల కోట్ల వడ్డీని కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లిస్తుంది.కేసీఆర్ తీసుకున్న అనాలోచిత నిర్ణయాలతో తెలంగాణ రాష్ట్ర ఖజానా ఖాళీ అయింది.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుంది.గత ప్రభుత్వంలో బి ఆర్ ఎస్ లీడర్ల కే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించారు.అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశాను.9 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి సన్న బియ్యానికి పంపిణీ చేస్తున్నాం.గత పది యేండ్ల లో ఒక్క రేషన్ కార్డు,డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వలేదు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 17 లక్షల రేషన్ కార్డులు ఇచ్చాం.కొత్త గనులు రావాలి..కొత్త గనులపై సీఎం మంచి నిర్ణయం తీసుకున్నారు.బి ఆర్ ఎస్ ప్రభుత్వం సింగరేణి బొగ్గు గనుల ఆక్షన్ లో పాల్గొనకుండా చేసిందిదీంతో ఈ ప్రాంత ప్రజలు ఉద్యోగాలు కోల్పోవడం జరిగింది.గతం లో మందమర్రి ప్రాంతంలో రోడ్లు, డ్రైనేజీలు అధ్వానంగా ఉండేవి.కానీ నేను వచ్చాక 50 కోట్ల రూపాయల తో అభివృద్ధి పను జరుగుతున్నాయి కమిషన్ల కోసమే గత ప్రభుత్వం పెద్ద పెద్ద కట్టడాలు నిర్మించింది.అమృత్ స్కిం తో మందమర్రి ప్రజల కు శాశ్వత మంచినీటి సౌకర్యం కలుగుతుంది.42 వేల కోట్ల రూపాయల తో మిషన్ భగీరథ పథకాన్నీ తీసుకు వచ్చి ఒక్క ఇంటికి చుక్క త్రాగు నీరు అందించలేదు.మిషన్ భగీరథ పథకం అట్టర్ ఫ్లాప్ ప్రాజెక్ట్.గత బిఆర్ఎస్ ప్రభుత్వం పథకాల పేరుతో వేల కోట్లు దోచుకుంది. అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులు పాల్గొన్నారు



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో మునుగోడు ముద్దుబిడ్డ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సిఫారసు మేరకు కట్కూరి రాధకు 13,500 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్ మరియు చౌటుప్పల్ మాజీ వైస్ ఎంపీపీ బొంగు జంగయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బహుజన బతుకమ్మ పోస్టర్ విడుదల చేసిన నాయకులు



గండీడ్ సెప్టెంబర్ 23 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలో బహుజన బతుకమ్మ పోస్టర్ విడుదల చేయడం జరిగింది సెప్టెంబర్ 30 తారీకు రోజు వెన్నచేడ్ గ్రామంలో ప్రోగ్రాం ఉంటుంది కాబట్టి మండలంలోని అన్ని గ్రామాల నుండి పెద్ద ఎత్తున నాయకులు ప్రజలు తరలివచ్చి ప్రోగ్రాంను విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో. గండీడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జితేందర్ రెడ్డి ఉమ్మడి గండీడ్ మండలం పి ఎ సి ఎస్ చైర్మన్ గిరమోని లక్ష్మీనారాయణ, గండీడ్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెంట్యానాయక్, గండీడ్ కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కప్లాపూర్ ఆశన్న, గండీడ్ బి ఆర్ ఎస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు జంగల్ల భీమయ్య,ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, సొసైటీ డైరెక్టర్ బాలస్వామి, పరిగి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ దోమ రామచంద్రారెడ్డి, సుదర్శన్ రావు మండల భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు గుముడాల చెన్నయ్య గండీడ్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కామి వెంకట్ రాములు మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు హస్నాబాద్ వెంకటయ్య, సీనియర్ నాయకులు దిగంబర్ రావ్, చెంచు అంజిలయ్య,హనుమయ్య,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు కోట్యానాయక్, కెవిపిఎస్ మండల అధ్యక్షులు కర్రె మహేందర్, పిట్ల మాణిక్యం, ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి రంగారెడ్డిపల్లి వివేకానంద్, ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు నాగరాజు, ప్రధాన కార్యదర్శి బాగయపల్లి శంకర్, స్వేరోస్ జిల్లా నాయకులు విజయ్ కుమార్, నర్సింలు, ప్రేమ్ కుమార్, కర్రె బాలయ్య గోపాల్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## -గట్టు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్

# కళాశాలలో గో విజ్ఞాన పోటిపరీక్ష...



-ఇటువంటి పరీక్షలు ప్రతిభ కనపరచడానికి చాలా మేలు,- జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23 ( ప్రజా గొంతుక ) జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల యందు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె.ఎస్.డి రాజు సమక్షంలో ఓ వైష్ణవ తకుర ఫౌండేషన్ ఆధ్వర్యంలో గోవు పర్యావరణ పరిరక్షణలో శాస్త్రీయ విజ్ఞానం గోవిజ్ఞాన పరీక్షలు 2025 లెవెల్ -1 అనే అంశంపై విద్యార్థు లకు పోటీ పరీక్షలు నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఓ వైష్ణవ తకుర ఫౌండేషన్ వాలంటీర్లు నరేష్ పరుశరాముడు మరియు కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె. ఎస్. డి.రాజు లెక్చరర్స్ శ్రీదేవి , నేనావత్ లాలు,రాఘవేంద్ర అయేషా,జయరాజ్,మహేష్,భరత్,సుప్రజ,మరియు నాన్ టీచింగ్ సిబ్బంది మనియమ్మ, గోపా ల్,మో హన్, నరసింహులు,పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# వృద్ధులు వితంతువులు వికలాంగుల నిరసన



మేకగూడ, సంగిగూడ పంచాయతీల వద్ద ఆందోళన గ్రామ సెక్రటరీకి వినతిపత్రం అందజేత షాద్ నగర్. సెప్టెంబర్ 23(ప్రజా గొంతుక) రంగారెడ్డి జిల్లా నందిగామ మండలంలోని మేకగూడ, సంగిగూడ గ్రామ పంచాయతీల ముందు ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు జాంగారి రమేష్ మాదిగ ఆధ్వర్యంలో వృద్ధులు, వితంతువులు, వికలాంగులు నిరసన తెలిపారు. అనంతరం మేకగూడ గ్రామ సెక్రటరీకి వినతిపత్రం (మెమోరాండం) అందజేశారు.ఎన్నికల హామీలను నిలబెట్టాలి : శ్రావణ్‌కుమార్ మాదిగఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మార్పీఎస్ నందిగామ మండల ఇన్‌చార్జ్ చెన్నగళ్ల శ్రావణ్ కుమార్ మాదిగ మాట్లాడుతూ ం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. వికలాంగుల పెన్షన్ రూ.6000, ఇతర ఆసరా పెన్షన్లు రూ.4000, తీవ్రమైన వికలాంగులకు రూ.15000 హామీ ఇచ్చిన తేదీ నుండి బకాయిలతో సహా చెల్లించాలన్నారు.కొత్త దరఖాస్తుదారులకూ వెంటనే పెన్షన్లుఇప్పటివరకు దరఖాస్తు చేసుకున్న కొత్త పెన్షన్ దారులందరికీ దరఖాస్తు చేసిన తేదీ నుండి మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వృద్ధులు, వితంతువులు, వికలాంగులతో కలిసి త్వరలోనే హైదరాబాద్‌లో మహాసభ నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటాన్ని ముమ్మరం చేస్తామని హెచ్చరించారు.కాంగ్రెస్ పార్టీకి తగిన మూల్యం చెల్లించుకోవాల్సిందేపెన్షన్ దారుల సమస్యలను పట్టించుకోని కాంగ్రెస్ పార్టీని రాబోయే ఎన్నికల్లో ప్రజలు భూస్థాపితం చేస్తారని, పెన్షన్ దారుల పట్ల "నిమ్మకు నీరెత్తినట్లు" వ్యవహరిస్తున్న అధికార పార్టీ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని శ్రావణ్ కుమార్ మాదిగ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.పెద్దఎత్తున పాల్గొన్న వృద్ధులు, వితంతువులు, వికలాంగులుఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కర్మురి సాయి మాదిగ, బుగ్గ రాములు మాదిగ, మాదిగ మహిళా సమాఖ్య (ఎం.ఎం.ఎస్.) గ్రామ అధ్యక్షురాలు కోరని మల్లమ్మ మాదిగ తదితరులు పాల్గొన్నారు. అన్ని గ్రామాల నుండి వృద్ధులు, వితంతువులు, వికలాంగులు పెద్దఎత్తున హాజరయ్యారు.




# అక్రమం గా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు..

విలేకరుల చిట్ చాట్ లో రూరల్ సీఐ మధు. ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర నియోజకవర్గ పరిధిలోని ఎర్రుపాలెం మధిర రూరల్ బోనకల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆంధ్ర తెలంగాణ సరిహద్దు ప్రాంతాల్లో వైరానది నుండి కట్టలేరు నుండి ఇతర నదుల నుండి ఇసుకను అక్రమ రవాణా చేపడితే అట్టివారిపై కఠిన చర్యలు తీసుకోవడం తోపాటు సంబంధిత ట్రాక్టర్లను సీజ్ చేయటం జరుగుతుందని మధిర రూరల్ సీఐ డి.మధు పేర్కొన్నారు. స్థానిక రూరల్ సిఐ కార్యాలయంలో విలేకర్ల చిట్ చాట్ లో వారు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు మధిర రూరల్ సర్కిల్ పరిధిలోని అక్రమ ఇసుక రవాణా నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని వారు పేర్కొన్నారు.రూరల్ పరిధిలోని చిలుకూరు సాయిపురం మాటూరు రామన్నపాలెం ప్రాంతాలలో ప్రత్యేక చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయటం జరిగిందని సిఐ మధు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు యధాతథంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇసుక వారి వారి ప్రాంతాల్లోని వారికి అందుబాటులో ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు.అక్రమ ఇసుక రవాణా నియంతరంలో ప్రజలు కూడా సహకరించాలని సూచించారు.




# శ్రీ సాయి వెంకటేశ్వర ఎహె పి గ్యాస్ ఏజెన్సీ దసరా మరియు దీపావళి ధమాకా ఆఫర్

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర స్థానిక ఎహె పి గ్యాస్ వినియోగదారులకు తెలియజేయునది ఏమనగా దసరా మరియు దీపావళి ధమాకా ఆఫర్ ను అందరూ సద్వినియోగం చేసుకోగలరు.కొత్త గ్యాస్ కనెక్షన్ తీసుకొన్నవారికి మరియు రెండవ సిలిండర్ (డి బీ సీ ) తీసుకున్నవారికి వన్ 1 గ్రాము సిల్వర్ కాయిన్ ఇవ్వబడును. మావద్ద 4 %ఎబతీఅవతీ%, 3 బర్నర్, 2 బర్నర్ గ్లాస్ టాప్ మరియు స్టీల్ బాడీ స్టవ్స్ లు అందుబాటులో కలవు ప్రతి స్టవ్ కొనుగోలు పై ఎం ఆర్ పి ధరపై 200 రూపాయల డిస్కౌంట్ ఇవ్వబడును.మావద్ద సురక్ష పైప్స్ మరియు గ్యాస్ లైటర్స్ ట్రాలీలు యాప్రాన్స్ లభించును.ఈ ఆఫర్ 20/09/2025 నుండి 20 /10/2025 వరకు మాత్రమే కావున ఈ బంపర్ ఆఫర్ ని అందరూ సద్వినియోగం చేసుకోగలరు.సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9666771272.ఇట్లు శ్రీ సాయి వెంకటేశ్వర %ఎజూ% గ్యాస్ ఏజెన్సీ మధిర.

# డిజిటల్ అరెస్ట్ అనేది సైబర్ మోసం ఎస్పీ అశోక్ కుమార్




జగిత్యాల జిల్లా సెప్టెంబర్ 23 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లాలో డిజిటల్ అరెస్ట్ అనేది పూర్తిగా ఒక సైబర్ మోసం. దీనిని ఎవరూ నమ్మవద్దు అని డిజిటల్ అరెస్ట్ పేరిట జరుగుతున్న మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ అన్నారు. డిజిటల్ అరెస్ట్ మోసం అంటే సైబర్ నేరగాళ్లు తాము పోలీస్ అధికారులు, సీబీఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ లేదా ఇతర ప్రభుత్వ విభాగాల సిబ్బంది అన్నట్లుగా నటిస్తూ, మీపై కేసు ఉందని భయపెట్టడం, వీడియో కాల్ లో అరెస్ట్ చేస్తున్నాం అని చూపించడం, డబ్బులు బదిలీ చేస్తే తప్పించుకుంటారని మోసం చేయడం వంటి నేరాలు పెరుగుతున్న నేపద్యంలో ఇలాంటి నేరాలను నివారించడానికి ప్రజలకు అవగాహన తప్పనిసరి అన్నారు. డిజిటల్ అరెస్ట్ మోసానికి గురైన వెంటనే 1930 నంబర్ కి కాల్ చేస్తే డబ్బు తిరిగి రికవరీ అయ్యే అవకాశం ఉంటుంది. ఆలస్యం చేస్తే చాలా నష్టపోవాల్సిందే అని ఎస్పీ తెలిపారు.1. ఎలాంటి ప్రభుత్వ శాఖలు లేదా పోలీసులు డబ్బులు అడగరు.2. మీపై కేసులు ఉన్నాయన్న కారణంగా ఎవరైనా వీడియో కాల్ ద్వారా బెదిరిస్తే నమ్మకండి.3. వెంటనే 1930 నెంబర్ (సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్) లేదా 100 నెంబర్ కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలి.4. మోసపూరిత కాల్స్, మెసేజెస్, వాట్సాప్ వీడియో కాల్స్ కు స్పందించవద్దు.5. ఈ రకమైన నేరాల నుండి రక్షించుకోవడానికి ప్రతి ఒక్కరూ సైబర్ సేఫ్టీ పై అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు

# పొత్కపల్లి యువత భవాని మాత సేవలో ఆదర్శం...

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం దేవీ శరన్నవరాత్రులు శక్తి స్వరూపిణి జగన్మాత చెడుపై సాధించిన విజయానికి ప్రతీక. ఈ ఉత్సవాలు మనలో భక్తిని, మంచి వైపు నడిపించే స్ఫూర్తిని నింపుతాయి. ముఖ్యంగా యువత భాగస్వామ్యం భావితరాలకు మార్గదర్శకం. ఓదెల మండలంలోని ప్రసిద్ధ పొత్కపల్లి శివాలయంలో, గత దశాబ్దకాలంగా స్థానిక యువత ఆధ్వర్యంలో భవాని మాత ఉత్సవాలు ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. దాదాపు 40 మంది యువకులు కులమతాలకు అతీతంగా "భవాని మాత కమిటీ"గా ఏర్పడి, హిందూ ధర్మ పరిరక్షణతో పాటు సమాజహితం కోసం ముందంజలో నిలుస్తున్నారు.భక్తి భావంతో పాటు సమాజంలో చైతన్యం రగిలిస్తూ హెల్మెట్ వినియోగం, స్వదేశీ ఉత్పత్తుల ప్రోత్సాహం, విద్య ప్రాముఖ్యత, మాదకద్రవ్యాల నిర్మూలన వంటి కార్యక్రమాలు చేపడుతున్నారు. పొత్కపల్లి యువత శివాలయ పునర్నిర్మాణంలో కీలక పాత్ర పోషించి మన సంస్కృతిని కాపాడుతున్నారు. కుటుంబ బాధ్యతలతో పాటు భక్తి మార్గంలో నిలిచి, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో సమాజాన్ని మంచి దిశగా నడిపిస్తున్నారు.చత్రపతి శివాజీ మహారాజ్ ప్రారంభించిన భవాని మాత ఉత్సవాల ఆత్మను సజీవంగా నిలుపుతూ, నవరాత్రులను ఆనందోత్సాహాలతో ఘనంగా జరుపుతున్నారు. యువత అంటే ఎలా ఉండాలో చూపుతూ, గ్రామ సమాజాన్ని ఒకటిగా కట్టిపడేస్తున్నారు."సర్వేజనా సుఖినో భవంతు, లోకా సమస్తా సుఖినో భవంతు" ఎరాగిడి మంగ శ్రీనివాస్ రెడ్డి,సామాజిక కార్యకర్త, జీలకుంట







## 2025-26 -వానాకాలం సీజన్ లో రైతులు

# పండించిన వరి ధాన్యం సేకరణకు పకడ్బందీగా చర్యలు చేపట్టాలని...

జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ అధికారులను ఆదేశించారు -జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23, ( ప్రజా గొంతుక ). జోగులాంబ గద్వాల జిల్లా మంగళవారం ఐడీఓసీ తమ ఛాంబర్ నందు ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ పై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



రైతులు పండించిన ప్రతీ గింజ కొనుగోలు చేయాలని సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు రైతుల వద్ద ధాన్యం కొనుగోళ్లు చేస్తామన్నారు.ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోళ్లను అక్టోబర్ రెండో వారంలో ప్రారంభించాలని అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కావాల్సిన అన్ని ఏర్పాటు చేయాలన్నారు.కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులు ఉండేలా చూడాలని,ప్యాడీ క్లీనర్, వేయింగ్ యంత్రాలు, తేమ యంత్రాలు, అవసరమైన గన్ని సంచులు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో పెట్టుకోవాలని సూచించారు. రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఓ.పి.ఎం.ఎస్ లో నమోదు చేయాలని, అంతర్ రాష్ట్ర బోర్డర్స్ వద్ద చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలన్నారు. గతంలో ఎదురైన ఇబ్బందులు,పొరపాట్లు మళ్లీ జరగకుండా జాగ్రత్త పడాలని సూచించారు.అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంలో పనిచేసి జిల్లాలో ధాన్యం కొనుగోళ్లను సజావుగా కొనసాగించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి స్వామి కుమార్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ విమల, జిల్లా మార్కెటింగ్ అధికారి పుష్పమ్మ, జిల్లా కో-ఆపరేటివ్ అధికారి శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ను కలిసిన మిథులానగర్ ప్రజలు

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 23 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం డివిజన్ మిథులానగర్ లో రెండు రోజుల క్రితం హైడ్రా అక్రమకట్టడాలను కూల్చివేసిన అనంతరం నిరాశ్రయులైన మిథుల నగర్ ప్రజలు మంగళవారం కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నివాసం వద్దకు వచ్చి వారి ఆవేదనను వ్యక్తం చేశారు.అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.... నిరాశ్రయులైన ప్రజలకు న్యాయం జరిగేల రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ల దృష్టికి తీసుకెళ్ళి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబాలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు, స్థానిక ప్రజలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్

# జట్టుకుహాలియా విద్యార్థుల ఎంపిక

రాష్ట్రస్థాయి పోటీలలో ముస్తాక్, ఇమ్రాన్ ప్రతిభను కనబరిచాలినల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్:(హాలియా) సెప్టెంబర్ 23 జనగామ జిల్లా కేంద్రంలో ఈనెల 25 నుంచి 27 వరకు జరగనున్న 69వ స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఇంటర్ డిస్టిక్ ఫుట్ బాల్ ఛాంపియన్ షిప్ 2025- 26, పాల్గొనబోయే అండర్- 19 రాష్ట్ర జట్టుకు నల్గొండ జిల్లాలోనిహాలియాలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులైన షేక్ ముస్తాక్, షేక్ ఇమ్రాన్ లు ఎంపికయ్యారు. ఈ పోటీలు ఈనెల 25 నుంచి ప్రారంభం కానున్నాయి. షేక్ ముస్తాక్, షేక్ ఇమ్రాన్ ల కఠోర శ్రమ, ప్రతిభకు గుర్తింపుగా రాష్ట్ర జట్టులో అవకాశం లభించిందని, ఇద్దరిని నిరంతరం ప్రోత్సాహం అందిస్తున్న మిర్యాలగూడ ఇస్లాంపుర జడ్పీ ఉర్దూ హైస్కూల్ పిఈటి అష్రాఫ్ అహ్మద్ ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. ముస్తాక్ ఇమ్రాన్ ల ఎంపిక పట్ల హాలియా మండల ప్రజలు, కళాశాల యాజమాన్యం అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీలలో వీరిద్దరూ ఉత్తమ ప్రతిభ కనబరిచి, జట్టు విజయం సాధించే విధంగా నైపుణ్యాన్ని ప్రదర్శించాలని, ప్రతిభతో సత్తా చాటాలని, జాతీయ జట్టుకు ఎంపీక కావాలని ఆకాంక్షించారు.





RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం24
సెప్టెంబర్2025

# స్వేరోస్ నాయకుల ఆధ్వర్యంలో స్వేరో విద్యార్థిని కి ఘన సన్మానం




ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు గార్లపాటి మనీషా ఎంబీబీఎస్ నీ ఘనంగా సన్మానించిన మధిర నియోజక వర్గ స్వేరో నాయకులు ఆకలి వేస్తే అన్నం మేతుకులు కాదు అక్షరాలు తినాలని సుప్రీమ్ స్వేరో డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ఇన్స్పిరేషన్ తో ఎంబిబిఎస్ సిట్ సాధించిన మనీషా... వివరాలలోకి వెళితే చింతకాని మండలం పాతర్లపాడు గ్రామానికి చెందిన గార్లపాటి సైదులు-యేసుకర్ణ దంపతుల కూతురు గార్లపాటి మనీషా 2015 సంవత్సరం లో 5వ తరగతి ఎంట్రెన్స్ ఎగ్జామ్‌రాసి ఎర్రుపాలెం సోషల్ వెల్పర్ గురుకుల పాఠశాలలో ఐదో తరగతి నుండి పదవ తరగతి వరకు చదివి పదవ తరగతిలో 10/10 మార్కులతో ఉత్తీర్ణత సాధించి తదుపరి ఖమ్మంలోని అంబేద్కర్ సోషల్ వెల్ఫేర్ కళాశాలలో ఇంటర్మీడియట్ లో బైపిసి స్ట్రీమ్ లో 949 మార్కులు తెచ్చుకొని నీట్ కోచింగ్ కి వెళ్లడం జరిగింది.ఎంబిబిఎస్ తన లక్ష్యంగా పెట్టుకొని పేదరికం నిర్మూలించాలి అంటే అక్షర జ్ఞానం వికసించాలి అనే ఒక ఆలోచనతోని నీట్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ రాసి ఆల్ ఇండియాలో 190234 ర్యాంక్ స్టేట్ లెవెల్లో 3915 గొప్ప ర్యాంక్ సాధించడం జరిగింది.తన సొంత జిల్లా అయినటువంటి ఖమ్మం లో ఎంబిబిఎస్ మెడికల్ కాలేజీ లోనే సీట్ రావడం ఆనందనియం.ఈ సన్మాన కార్యక్రమంలో మధిర నియోజక వర్గ స్వేరో నాయకులు మాట్లాడుతూ జ్ఞానాయోధ డాక్టర్.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ చేపట్టినటువంటి మిషన్ ఎంబిబిఎస్ లో మనీషా భాగస్వామ్యం కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. పేద వర్గాలు ఉన్నత వర్గాలుగా ఎదగాలంటే విద్య ఒకటే ఆయుధమని మధిర స్వేరో నాయకులు వ్యక్తం చేశారు.ఈ సన్మాన కార్యక్రమంలో మధిర నియోజక వర్గ అధ్యక్షులు శ్యామ్ సుందర్ స్వేరో ఉపాధ్యక్షులు శివాజీ స్వేరో ఈసీ మెంబర్ కొమ్ము.రవి స్వేరో స్వేరో నాయకులు కె.రాజేష్ పి.శ్రీనివాస్ యాదవ్ స్వేరో ఎస్.కె.మహ్మద్ జాన్ స్వేరో తదితర నాయకులు పాల్గొన్నారు.



# ఈ నంది చర్ల చరిత్ర కు నాంది

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

వెలుగునిచ్చే సూర్యుని చూస్తూ...
వెన్నెల నిచ్చే జాబిలికై వేచి ఉంటూ...
వర్షం ఇచ్చే మబ్బులను కురిపిస్తూ
శివాలయమును కాచి కాపాడుతూ
ఆకలి దప్పులు తీర్చి పంట పండించే...
పెద్ద చెరువు పెన్నిధివై
శివాలయం భక్తుల..
అనుసంధాన మూర్తివై.
కలువలను, చెట్లను,
రుతుక్రమం తప్పక కాపాడే దేవుడవై
శివారాధనకు స్ఫూర్తి నీవై
ప్రాణం పోసేందుకు గాలి.
ఆహారం ఇస్తున్నందుకు ఈ భూమి.
రక్షణ ఇస్తున్నందుకు నిప్పు
జీవనాధారమైనందుకు నీరు
వెలుగు, వెన్నెల, వర్షం ఇచ్చే ఆకాశం, పంచభూతాలమయం
ప్రజల పాలిట కల్పతరువు ఈ పెద్ద చెరువు
చెరువు పక్కన నంది
అరుదైన అద్భుతమిది
ఎందరో ప్రకృతి ఆరాధకులకు ఆలవాలమై
ఎందరో కవుల కలాలకు కవిత వై
ఎందరోచిత్రకారుల కుంచె అంచు నుంచి జాలువారిన చిత్రమై
నిత్యం అందరికీ ఆరాధ్యమైనావు
చెరువు పక్కన నంది
అరుదైన అద్భుతమిది
ఇన్ని ప్రసాదించిన నందీశ్వర నమోన్నమామి!

బత్తుల వెంకటేశ్వర్లు
గణేష్ నగర్, చర్ల.
చిత్రం
ఆడెపు ముత్యాలరావు.

# ఈ ప్రాంత ప్రజల కల మాజీ మంత్రి మాధవరెడ్డి తో నెరవేరింది



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్
చౌటుప్పల్ మండలంలో ఐదారు రోజుల నుండి కురుస్తున్న వర్షాల వలన మల్కాపురం చెరువు కైతాపురం చెరువు లో నిండి ఆలుగు ద్వారా నీళు వస్తున్నది లక్కారం చెరువులోకి . తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో ఆనాటి పంచాయత్ రాజ్ మంత్రివర్యులు ఎలిమినేటి మాధవరెడ్డి సహకారంతో లక్కారం కాలువ నిర్మాణం మల్కాపురం తెప్పలచెరువు నుండి శేషరాశి కుంట మల్కాపురం కైతాపురం లక్కారం చౌటుప్పల గ్రామాల చెరువులోకి నీళ్ల మళ్లింపు కోసం నిధులు వెచ్చించి నిర్మాణం చేయించడం జరిగినది ఇక్కడి ప్రజల యొక్క కల మాధవ రెడ్డితో తీరినది కానీ కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులతో ఈ కాలువకు అడ్డంకు కలిగించి నీళ్లు రాకుండా చేయడం జరిగినది కానీ ప్రభుత్వ అధికారులు దీని గురించి పట్టించుకోలేదు.మండలం లోని చెరువులలో నీటి కల వలన ప్రజలు ఆనందాన్న వెలిబుచ్చుతున్నారు లక్కారం చెరువును ఈరోజు సందర్శించి లక్కారం చెరువు కట్ట మైసమ్మ వద్ద కొబ్బరికాయ కొట్టి అమ్మవారి ఆశీర్వాదాలు ఉండాలని ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుని ప్రార్థిస్తూ మునుగోడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మాజీ ఇంచార్జ్ చౌటుప్పల్ మండల పార్టీ అధ్యక్షులు శ్రీ బడుగు లక్ష్మయ్య మండల పార్టీ ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్ మండల పార్టీ అధికార ప్రతినిధి పాశం రఘుపతి ముదిరాజ్ చౌటుప్పల మున్సిపల్ అధ్యక్షులు సుంకరి జంగయ్య గౌడ్ టిడిపి జిల్లా నాయకులు యాట వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.




# మంచిర్యాల జిల్లాలో విద్యాశాఖ ఉన్నట్టా.? లేనట్టా.?

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్
మంచిర్యాల జిల్లా కేంద్రంలో ప్రైవేటు,కార్పొరేటు పాఠశాలల్లో పనిచేస్తున్నటువంటి ఉపాధ్యాయుల శ్రమను దోపిడీ చేస్తున్న యాజమాన్యాల తీరును నిరసిస్తూ తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక ( టీ వీ యు వి ) ఆధ్వర్యంలో పాత్రికేయ సమావేశం నిర్వహించినారు ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి చిప్పకుర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ..రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలకు విద్యాశాఖ ఈనెల 21వ తేదీ నుండి దసరా సెలవులు ప్రకటించినా జిల్లాలో మాత్రం ఆ ఉత్తర్వులు అమలు కావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు సెలవులు ప్రకటించినప్పటికీ కార్పొరేట్ ప్రైవేటు పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు యధావిధిగా విధులకు హాజరు కావాలని లేదంటే జీతాలు ఇవ్వమని భయభ్రాంతులకు గురి చేస్తూ ఉపాధ్యాయులను మానసికంగా హింసిస్తున్నారని అన్నారు.లిజిల్లా కేంద్రంలో కూతపాటి దూరంలో ఉన్నటువంటి విద్యాశాఖ అధికారి కార్పొరేట్,ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాల కాసులకు కక్కుర్తిపడి ఉపాధ్యాయుల ఇబ్బందులను పట్టించుకోవడంలేదని అన్నారు...ఇంకా కొన్ని కార్పొరేట్ యాజమాన్యాలు అయితే ఉపాధ్యాయులతో వచ్చే విద్యా సంవత్సరానికి సంబంధించి ఇప్పుడే ఇంటర్మీడియట్ అడ్మిషన్ చేయాలని ఆదేశాలు జారీ చేసి ఇంటింటికి తింపుతున్నా పాఠశాల విద్యాశాఖ అధికారులు మాత్రం తమకు సంబంధం లేదన్నట్టు వ్యవహరించడం సిగ్గుచేటని అన్నారు.ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి ప్రతి ప్రైవేటు,కార్పొరేట్ పాఠశాలలు విద్యాశాఖ నిబంధనలను తప్పక పాటించేలా కఠినమైన చర్యలు తీసుకుంటూ,విధులకు హాజరవుతున్న ఉపాధ్యాయులకు సెలవులను ప్రకటించేలా చూడాలని డిమాండ్ చేస్తున్నాము అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు బాలాజీ, విష్ణు, రమేష్,సాయి చరణ్ లు పాల్గొన్నారు.



# భగత్ సింగ్ నగర్ వైకుంఠధామాన్ని తీర్చిదిద్దుతామన్న ఎమ్మెల్యే

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 23 ( ప్రజా గొంతుక )

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 128 - చింతల్ డివిజన్ భగత్ సింగ్ నగర్ లోని వైకుంఠ ధామాన్ని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... గత పన్నెండేళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులతో వైకుంఠ ధామాలను అభివృద్ధి పరిచామని, ఇందులో భాగంగానే ఇప్పటికే భగత్ సింగ్ నగర్ వైకుంఠ ధామంలో అనేక మౌలిక వసతుల కల్పించి అభివృద్ధి పరిచామని, రానున్న రోజుల్లో కూడా స్మశాన వాటికలో పెరిగిపోయిన చెట్ల పొదలను తొలగింపుతో పాటు నీటి సౌకర్యం, స్మశాన వాటికలో మౌలిక వసతుల కల్పన, స్నానాల గదుల నిర్మాణం, కాపలాదారుడి ఏర్పాటు, దహన వాటిక, స్టోర్ రూమ్, వాచ్ మెన్ రూమ్, వాహనాల పార్కింగ్, గ్యాలరీ వంటి వసతులతో పాటు అన్నీ రకాల వసతులను ఏర్పాటుచేసిన చివరి మజిలీని గౌరవప్రదంగా నిర్వహించేలా అభివృద్ధి పరచాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఈఈ కిష్టప్ప, డీఈ విశాలాక్షి, ఏఈలు అశోక్ కుమార్, నాగరాజు, కార్పొరేటర్ రషీదా మహమ్మద్ రఫీ, సీనియర్ నాయకులు డేగ కృష్ణమూర్తి, సదానంద్, చింతల్, చంద్రా నగర్, భగత్ సింగ్ నగర్, దుర్గయ్య నగర్, రంగా నగర్, స్టార్ లైట్ అపార్ట్మెంట్, స్ఫూర్తి నగర్, ఆదర్శ్ నగర్, వైఎంఎస్ కాలనీ, సాయి కాలనీ, శివా నగర్ కాలనీల సంక్షేమ సంఘాల సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే వారి కుటుంబాలు

# బలోపేతం అవుతాయి కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్



మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పట్టణంలో మంగళవారం కార్మిక ఉపాధి గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ఐదు లక్షలతో మేప్మా భవనం ను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి ఠాగూర్ స్టేడియం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ పక్కన నూతనంగా నిర్మించిన భవనమును కొబ్బరికాయ కొట్టి లాంచనంగా ప్రారంభించినారు అనంతరం మంత్రి వివేక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మహిళ శక్తి సంఘాలకు 21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలను మంజూరు చేసినామని మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే వారి కుటుంబాలు ఆర్థిక బలోపేతం అవుతాయని కాంగ్రెస్ 2004లో మహిళా సంఘాలను పావలా వడ్డీ రుణాలను దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అందించారని ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి మహిళలకు ఫ్రీ బస్ పథకాన్ని ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం 10 వేల కోట్లు ఖర్చు చేసి అందిస్తుందని అలాగే ఇల్లు లేని పేద వాళ్లకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తూ మహిళల కు సొంతింటి కలను నెరవేర్చిందని ఈ సందర్భంగా పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మందమారి తాసిల్దార్ సతీష్ కుమార్ కేతనపల్లి మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు గ్రామీణ బ్యాంక్ మేనేజర్ కాంగ్రెస్ నాయకులు పల్లె రాజు రఘునాథరెడ్డి గాన్ల సమ్మయ్య మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ జంగం కల మాజీ వైస్ చైర్మన్ ఎర్రం విద్యాసాగర్ రెడ్డి మాజీ ఎంపీపీ మహంకాళి శ్రీనివాస్ మాజీ కౌన్సిలర్ పార్వతి విజయ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు డ్వాక్రా గ్రూపు సంఘాల మహిళలు పాల్గొన్నారు




# మోదీ దేశ ప్రజలకు దీపావళి కానుక

జగిత్యాల జిల్లా సెప్టెంబర్ 23 ప్రజా గొంతుక న్యూస్ పెగడపల్లి మండలం లో జగిత్యాల జిల్లా కొ కన్వీనర్ గంగుల కొమురెల్లి ఆధ్వర్యంలో ఈ రోజు సూపర్ మార్కెట్లు మరియు ఫెర్టిలైజర్ షాపులలో తనిఖీ చేయడం జరిగింది మోడీ ప్రవేశపెట్టిన దీపావళి జి యాస్ టి 18% జి ఎస్ టి ని 10%కి, 10% ని 5%, 5% ను 0% కి పన్నులు పేద ప్రజలకు అందుతున్నాయని పేర్కొన్నారు ప్రజలు ప్రధానికి కృతజ్ఞతలు తెలిపారు తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం దసరా దీపావళి కానుకగా ఆర్టీసీ బస్సు చార్జీలను భారీగా పెంచింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శిలు షేర్ అంజన్న, కొత్తూరి బాబు, కిషన్ మోర్చ అధ్యక్షులు కాకల సతీష్,మండల ఐటీ సెల్ కన్వీనర్ అంకమల్ల అనిల్ శక్తి కేంద్రం ఇంచార్జు కాశెట్టి రాజు, కన్నం పవన్ కళ్యాణ్,నాయకులు చింతకింది కిషోర్, పెంట నరేందర్, తడగొండ అంజన్న, నేదరి సాయి కృష్ణ మన్నె రమేష్, తోట శ్రీనివాస్, రాకేష్ మరియు తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# రహదారి నిర్మాణాని కై సిపిఎం పాదయాత్రను జయప్రదం చేయండి

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: భద్రాచలం నియోజకవర్గ వ్యాప్తంగా ప్రధాన రహదారి మరమ్మత్తులు చేయాలనే ప్రధాన డిమాండ్ తో ఈనెల 29న సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దుమ్ముగూడెం మండలం ములకపాడు సెంటర్ నుంచి భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు నిర్వహించే మహా పాదయాత్రను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా. వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మంగళవారం యలమంచి వంశీకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభలో ఆయన మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా ఇసుక లారీలు తిరగటం వల్ల నియోజకవర్గ రహదారులు మొత్తం పూర్తిగా పాడైపోయాయి అని అన్నారు. భద్రాచలం నియోజకవర్గం లో ఇట్లాంటి పరిస్థితి ఎన్నడూ చూడలేదని, ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్న, ప్రమాదాలు జరిగి అనేకమంది మరణిస్తున్న, ప్రమాదాలు వల్ల అనేకమంది అంగవైకల్యం పొందుతున్న ప్రభుత్వం కానీ ప్రజా ప్రతినిధులు కానీ స్పందించకపోవడం దురదృష్టకరమని అన్నారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అనేక దఫాలుగా ప్రయత్నాలు జరిగాయని అన్నారు. తూరుబాక డైవర్షన్ రోడ్డు దగ్గర ధర్నా, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు వినతి పత్రాలు, భద్రాచలం, చర్ల మండలాలతో కలిసి దుమ్ముగూడెం మండలం ములకపాడు సెంటర్లో రెండు గంటల పాటు చేసిన మహా ధర్నా ఇలా ఎన్ని చేసినా హామీలు ఇచ్చారు తప్పించి ఆచరణలో అమలు చేయలేదని విమర్శించారు. సిపిఎం పార్టీ ప్రజా ప్రతినిధులుగా అమర జీవులు కామ్రేడ్ కుంజా బొజ్జి, కామ్రేడ్ సున్నం రాజయ్య ఉన్న సమయంలో ఇట్లాంటి పరిస్థితులు ఎప్పుడూ ప్రజలు చూడలేదని అన్నారు. నియోజకవర్గ రహదారి మరమ్మత్తలకై జరుగుతున్న పాదయాత్రలో పెద్ద ఎత్తున పాల్గొని మహా పాదయాత్రను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు మర్మం చంద్రయ్య, కొరస చిలకమ్మా, ఎలమంచి శ్రీనుబాబు, బొల్లి సత్యనారాయణ, సరియం కోటేశ్వరావు, కొడాలి లోకేష్ బాబు, కొమరం చంటి, మర్మం సమ్మక్క, సోయం వీర్రాజు, కూరం వీరభద్రం, కొమరం వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

# జనగామ ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం ఆధ్వర్యంలో



వైభవంగా బతుకమ్మ సంబరాలు ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ: జనగామ ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం ఆధ్వర్యంలో స్థానిక గాయత్రి గార్డెన్స్ నందు అంగరంగ వైభవంగా బతుకమ్మ పండుగ సంబరాలు నిర్వహించారు.జనగామ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీమతి డా.మాధంశెట్టి వరూధిని,వారి కార్యవర్గం కృషితో బతుకమ్మ సంబరాలు విజయవంతం అయ్యాయి.ఒక్కొక్క పువ్వు చేర్చితేనే బతుకమ్మ అవుతుంది.అలాగే ఒక్కొక్కరి సహకారం ఉంటేనే మహాసభ బలపడుతుంది అనే సత్యాన్ని ఈ వేడుక మరోసారి చాటి చెప్పింది.ఈ కార్యక్రమంలో మండలాల వారీగా పాల్గొన్న ఆర్యవైశ్య బంధుమిత్రులు,వారి కుటుంబ సభ్యులు అందించిన సహకారం నిజంగా ప్రశంసనీయం.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు ఉప్పల శారద,విశిష్ట అతిధులుగా రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి సామ్రాజ్య లక్ష్మీ మరియు జనగామ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్ హాజరై మాట్లాడుతూ "ఏ కార్యం అయినా సమిష్టి కృషితోనే విజయవంతం అవుతుంది" అని పేర్కొన్నారు.జనగామ జిల్లాలో 12 మండలాల్లో 11 మండలాలకు కమిటీలు ఏర్పాటు చేయడంలో సహకరించిన పెద్దలు,మహిళా మూర్తులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీమతి వరూధిని మాట్లాడుతూ "మేము పిలుపునిస్తే వెంటనే స్పందించి,ప్రత్యేకంగా బతుకమ్మలు తయారు చేసి,జిల్లా కేంద్రంలో పాల్గొన్న మహిళామణులు అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు.దేవుడిని పూలతో పూజించడం ఒక ఆనందం అయితే,పూలతోనే బతుకమ్మను పూజించడం ప్రకృతిని ఆరాధించడం,ఆ అనుభూతి వర్ణనాతీతం" అని అన్నారు.రాష్ట్ర అధ్యక్షురాలు ఉప్పల శారధ,సామ్రాజ్య లక్ష్మీ మహిళలతో కోలాటాలు ఆడి, ఉత్సాహపరిచారు.ఉత్తమ బతుకమ్మలకు ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులు,ప్రోత్సాహక కానుకలు,లక్కీ డ్రాలు తదితర గిఫ్టులు అందజేసి కార్యక్రమాన్ని మరింత వైభవోపేతం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి కోశాధికారి తమ్మి స్రవంతి,ఆర్యవైశ్య మహాసభ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్ను నరసింహులు,రీజియన్ చైర్మన్ పడకంటి రవీందర్,జోన్ చైర్మన్ యూత్ జిల్లా విభాగం నాయకులు గంగి శెట్టి మంజు నాథ్,బోనగిరి శ్రవణ్ కుమార్, గాంధీ లిరిల్ కుమార్,వివిధ మండలాల అధ్యక్షులు అధ్యక్షురాలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలు పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి భువనగిరి ప్రజా గొంతుక ప్రజా సమస్యలు పరిష్కరించడమే ప్రభుత్వ ధ్యేయమని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు మంగళవారం భువనగిరి జిల్లా కేంద్రంలో ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను విని తక్షణమే అధికారులను ప్రజా సమస్యలను పరిష్కారం చేయాలని ఆదేశించారు పలువురు ప్రజా సమస్యలపై స్పందించినందుకు ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు

# మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే వారి కుటుంబాలు బలోపేతం అవుతాయి కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్



మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పట్టణంలో మంగళవారం కార్మిక ఉపాధి గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ఐదు లక్షలతో మేప్మా భవనం ను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి ఠాగూర్ స్టేడియం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ పక్కన నూతనంగా నిర్మించిన భవనమును కొబ్బరికాయ కొట్టి లాంచనంగా ప్రారంభించినారు అనంతరం మంత్రి వివేక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మహిళ శక్తి సంఘాలకు 21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలను మంజూరు చేసినామని మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే వారి కుటుంబాలు ఆర్థిక బలోపేతం అవుతాయని కాంగ్రెస్ 2004లో మహిళా సంఘాలను పొలా వడ్డీ రుణాలను దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అందించారని ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి మహిళలకు ఫ్రీ బస్ పథకాన్ని ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం 10 వేల కోట్లు ఖర్చు చేసి అందిస్తుందని అలాగే ఇల్లు లేని పేద వాళ్లకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తూ మహిళల కు సొంతింటి కలను నెరవేర్చిందని ఈ సందర్భంగా పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మందమారి తాసిల్దార్ సతీష్ కుమార్ కేతనపల్లి మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు గ్రామీణ బ్యాంక్ మేనేజర్ కాంగ్రెస్ నాయకులు పల్లె రాజు రఘునాథరెడ్డి గాన్ల సమ్మయ్య మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ జంగం కల మాజీ వైస్ చైర్మన్ ఎర్రం విద్యాసాగర్ రెడ్డి మాజీ ఎంపీపీ మహంకాళి శ్రీనివాస్ మాజీ కౌన్సిలర్ పార్వతి విజయ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు డ్వాక్రా గ్రూపు సంఘాల మహిళలు పాల్గొన్నారు



# యువత తాత్కాలిక ఆనందం కోసం జీవితాలను నాశనం చేసుకోవద్దు.

ప్రజా గొంతుక (మెదక్ ప్రతినిధి సెప్టెంబర్22) జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ ఆదేశాల మేరకు రామాయంపేట్ పిఎస్ మరియు నిజాంపేట్ పిఎస్ పరిధులలో ప్రత్యేక తనిఖీలునిర్వహించారు,ఈ తనిఖీలలో ఆంటీ సబోటేజ్ చెక్స్, నారకోటిక్ చెక్స్, బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ సహాయంతో రైల్వే స్టేషన్‌లు, బస్ స్టేషన్‌లు, ధాబాలు, కల్లు కాంపౌండ్లు, పాన్ షాపులు మరియు ఇతర అనుమానాస్పద ప్రదేశాలను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ తనిఖీల ప్రధాన ఉద్దేశ్యం గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల నిర్మూలన, అక్రమ రవాణా అరికట్టడం, మత్తు పదార్థాలు కలిపిన చాక్లెట్స్ వంటి వాటి విక్రయం పైన నిఘా పెట్టడం అని తెలిపారు.గంజాయి, ఇతర మత్తు పదార్థాలు కలిగి ఉన్నా, రవాణా చేసినా, విక్రయించినా సంబంధిత వారిపై చట్టపరమైన చర్యలు తప్పవు అని హెచ్చరించారు.యువత తాత్కాలిక ఆనందం కోసం జీవితాలను నాశనం చేసుకోవద్దు.గంజాయి రహిత జిల్లా సాధనలో ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలి.ఎవరైనా మత్తు పదార్థాల వ్యాపారం చేస్తున్నారని తెలిసిన వెంటనే డయల్ 100, టెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్ 1908, లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించవలసిందిగా విజ్ఞప్తి.



# పోషక మాస ఉత్సవాలు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 23: మెదక్ జిల్లా. మండల కేంద్రమైన శివంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం పోషణ మాస ఉత్సవాలు జరిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్క మహిళ ఆరోగ్యంగా ఉండాలని అక్కడ వచ్చిన ప్రతి ఒక్క మహిళలకు హిమోగ్లోబిన్ పరీక్షలు చేయించడం జరిగింది మరియు పోషణ లోపం ఉన్న పిల్లలని కూడా పరీక్షలు చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా స్థానికంగా దొరికే 40 రకాల ఆకుకూరలను సేకరించి అక్కడ ప్రదర్శించి వాటిలో ఉన్న పోషక విలువల గురించి తెలియపరిచి ప్రతిరోజు మనం తీసుకునే ఆహారంలో సేంద్రియ పంటలతో పండించే వంటకాలను మాత్రమే తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటామని తెలియపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో శివంపేట సూపర్వైజర్స్ సంతోష వసుమతి మరియు స్థానిక డాక్టర్ మరియుఅంగన్వాడీ టీచర్లు స్థానిక పాల్గొన్నారు.



# ఛలో కొత్తగూడెం ను జయప్రదం చేయండి

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించాలనే ప్రధాన డిమాండ్ తో నేడు జరిగే ఛలో కొత్తగూడెం కార్యక్రమాన్ని ఏజెన్సీ ఆదివాసీ ప్రజానీకం మొత్తం జయప్రదం చేయాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం పై మంగళవారం దుమ్ముగూడెం మండలంలోని పలు గ్రామాలలో ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులు సోందే మల్లు దొర కరపత్రాలు పంచి ప్రచారం నిర్వహించారు. కొత్తగూడెంలో జరిగే భారీ ర్యాలీ కార్యక్రమంలో పాల్గొని లంబాడీలను ఎస్టి జాబితా నుండి తొలగించాలనే డిమాండ్ ను గట్టిగా వినిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఆదివాసి హక్కులు, ఆదివాసి పోరాట ఫలాలను ఆదివాసీలే అనుభవించాలని ఇందుకు అనుగుణంగా ప్రతి ఒక్క ఆదివాసి యువత ఆదివాసి ప్రజలు ఉద్యమించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థాయి నాయకులు సంఘం నాయకులు కురుసం మహేష్, జానకిరామ్, వీర్రాజు, మురళి తదితరులు పాల్గొన్నారు.




# ఎమ్మార్వో ను సన్మానించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట (సెప్టెంబర్ 23) : హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో నూతనంగా బదిలీపై వచ్చిన ఎమ్మార్వో ప్రవీణ్ కుమార్ ను శాయంపేట మండల ఎమ్మార్పీఎస్ నాయకులు కలిసి కాలువతో సన్మానించి దళిత గిరిజన వర్గాల ప్రజలకు భూ సమస్యల పరిష్కారం చేయాలని ఎమ్మార్వోను కోరారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు తుడం వెంకటేష్ మాదిగ , అరికెళ్ల దేవయ్య మాదిగ, ముక్కెర ముఖేష్ మాదిగ, మామిడి భాస్కర్ మాదిగ, మారేపల్లి చిరంజీవి మాదిగ, మారేపల్లి ప్రభాకర్ మాదిగ, కత్తి విజయ్ మాదిగ, గన్నారం సుజీత్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం24 సెప్టెంబర్2025



## గజ్జెల చెన్నారెడ్డిని పరామర్శించిన పాశం గోపాల్ రెడ్డి.గుర్రంపోడు:

గుర్రంపోడు మండల బీఆర్ఎస్ మాజీ అధ్యక్షులు గజ్జెల చెన్నారెడ్డి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్సను పొందిన అనంతరం హైదరాబాదులోని తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్నారన్న విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి మంగళవారం హైదరాబాదులోని గజ్జెల చెన్నారెడ్డి స్వగృహానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు మునుకుంట్ల రాజేష్ రెడ్డి ఉన్నారు

## దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు.



శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 23: మెదక్ జిల్లా. శివంపేట మండలం, గుండ్లపల్లి గ్రామంలో మొదటిసారిగా దుర్గామాత అమ్మవారిని నెలకొల్పి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, వైభవపేతంగా, వేదమంత్రాలతో, వేద పండితుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి, గ్రామ తాజా మాజీ సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, మహేందర్ యాదవ్, ఆంజనేయులు గుప్తా, శ్రీశైలం యాదవ్, వినయ్ గౌడ్, సతీష్, తిరుపతి రెడ్డి, మైపాల్ రెడ్డి, మహేష్, వినోద్, కృష్ణ గౌడ్, గడ్డం ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నిక

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం దుమ్ముగూడెం మండల అధ్యక్షులుగా కంగాల రాంబాబు కార్యదర్శిగా కడియం కోటేశ్వరావు తో పాటుగా మరో 15 మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం దుమ్ముగూడెం మండలంలో కల్లూరి వీరభద్రం నగర్ లో కంగాల రాంబాబు, కారం భాయమ్మ అధ్యక్షతన నిర్వహించిన తెలంగాణ ఆదివాసి గిరిజన మండల మహాసభలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ 1/70 చట్టం,పెసా చట్టం లాంటి ఇంకా అనేక ఆదివాసి హక్కులు చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని అధికారులను డిమాండ్ చేశారు, గ్రామ గ్రామాన తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో సమస్యల మీద అధ్యయనం చేసి భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు, అదేవిధంగా ఈ మహాసభలో నూతన అధ్యక్షులుగా కంగాల రాంబాబును, కార్యదర్శిగా సరియం కోటేశ్వరరావు ను మరో 15 మంది కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అన్నారు, ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కమిటీ మరియు దుమ్ముగూడెం మండల మహాసభ హాజరైన ప్రతినిధులందరూ మా మీద నమ్మకంతో మమ్మల్ని అధ్యక్ష కార్యదర్శులకు ఎన్నుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా భవిష్యత్తు ఆదివాసీల సమస్యలను పరిష్కారం చేయడమే లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లా అధ్యక్షులు గౌరీ నాగేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు పడకం సతీష్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మర్మం చంద్రయ్య, తిరుపతిరావు హరిబాబు కారం బాయమ్మ సోంది శ్రీను సున్నం వెంకటేశ్వర్లు పర్శిక లక్ష్మయ్య ఇరమయ్య, కొమరం వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.





## -పత్తి పంటలను పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారులు...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధిసెప్టెంబర్ 23 ( ప్రజా గొంతుక )జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం వడ్డేపల్లి మండలం కొంకల గ్రామంలో మంగళవారం రైతు వేదిక నందు డ్రాగన్ ఫ్రూట్ పంట యొక్క సాగు వివరాలు గురించి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు తెలియజేయడం జరిగింది.అదే విధంగా గ్రామంలోని పత్తి పంటలను మరియు పంట నమోదు కార్యక్రమాన్ని అధికారులు పరిశీలించి రైతులకు తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. అందులో భాగంగా జిల్లా అగ్రికల్చర్ ఆఫీసర్ సక్రియ నాయక్ అధిక వర్షాల కారణంగా నష్టపోయిన పత్తి పంటను పరిశీలించి తగు సూచనలు తెలియజేయడం జరిగిందిఈ కార్యక్రమంలో జిల్లా అగ్రికల్చర్ ఆఫీసర్ సక్రియ నాయక్,మండల వ్యవసాయ అధికారి జె. రాధ,వ్యవసాయ విస్తరణ అధికారులు కే.విమల, సి.వినోద్ కుమార్,గ్రామంలోని గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన అదనపు ఎస్పీని కలిసిన



-జోగులాంబ గద్వాల ట్రాఫిక్ ఎస్.ఐ బాలచంద్రుడు... జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23 (ప్రజా గొంతుక ) జోగులాంబ గద్వాల జిల్లాకు నూతనంగా అదనపు ఎస్పీ కే. శేఖర్ గారు విచ్చేసిన సందర్భంగా వారి ఛాంబర్ లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసిన గద్వాల ట్రాఫిక్ ఎస్ఐబాలచంద్రుడు.

## జిల్లా డి, పి, ఓ,కి వినతి పత్రం అందజేసిన



– రాష్ట్ర సహాయ కార్యదర్శి జమ్మిసేడ్ కార్తీక్ ఆధ్వర్యంలో,- జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23 ( ప్రజా గొంతుక) తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి.జమ్మిచేడు కార్తీక్ 4 నెలలు గడుస్తున్న జీతాలు ఇవ్వని ప్రభుత్వం ప్రతినెల 5వ తేదీ లోపల జీతాలు చెల్లించాలిగ్రామ పంచాయతీ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం. 19000 ఇవ్వాలని డియుండ్సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలిఈ సందర్భంగా జమ్మిచేడు కార్తీక్ మాట్లాడుతూ..గద్వాల జిల్లాలో 1100 మంది పైచిలుకు గ్రామపంచాయతీ కార్మికుల జీతాలు వెంటనే విడుదల చేయాలని అన్నారు. ఏడాదికి మూడు జతల బట్టలు సబ్బులు నూనెలు ఇవ్వాలని లేనిపక్షంలో అలవెన్స్ రూపంలో ఇవ్వాలని వారు కోరారు. వయసు మీద పడిందని సాకుతో కార్మికులను మారిస్తే వారి స్థానంలో వారి కుటుంబంలో ఒకరికి అవకాశం కల్పించాలి, రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షలు ఇవ్వాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ప్రతి వర్కర్ కు ఇన్సూరెన్స్ ఐదు లక్షల అమలు చేయాలి ప్రమాద భీమ కింద ఐదు లక్షల ఇవ్వాలని ఈ సందర్భంగా డిపిఓ ని కోరారు.అత్యంత మురికి పని ఆపరిశు భ్రంత కుడిన పనిని తమ సొంత పనిగా భావించి చేస్తున్నారు అని తెలిపారు. గ్రామ పంచాయితీ వర్కర్ స్ వల్ల ఈనాడు గ్రామాలన్ని పరిశుభ్రమయ్యాయిదింతో దేశం లోనే తెలంగాణ రాష్ట్రానికి అనేక అవార్డులు వస్తున్నాయని వారు తెలిపారు. అలాంటివి బ్రోకర్లకు జీవో నెంబర్ 60 ప్రకారం కనీస వేతనం 19వేల రూపాయలు చెల్లించాలని వారికి ఇన్సూరెన్స్ సౌకర్యం ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు.మల్టీ వర్కర్స్ విధానాన్ని రద్దుచేసికార్మికులకు కావలసిన బూట్లు, గ్లౌజులు, రైన్ కోట్లు, మొదలగు వర్కర్లకు కావలసిన పనిముట్లు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. జనాభా ప్రతిపాధన ఇప్పుడున్న జనాభా లేక్కల ప్రకారం కార్మికు లను పెంచాల్సిన ఆవసరం ఉంది. ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలి అతి తక్కువ వేతనాలు తీసు కుంటాం ప్రభుత్వం మల్టీపర్పస్ విధాన్నాని కాంట్రాక్ట్, ఆవుట్ సోర్సింగ్, నిర్దేశించిన వేతనాల ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వమే పి.ఆర్ సి 30% నివేదిక ప్రకారం కనీస వేతనం రు. 19000 ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచా యతీ వర్కర్స్ జిల్లా నాయకులు జుల్లకల్ మధు ఆకే పోగు రాకేష్ కొండపురం నరసింహులు పచ్చర్ల తిమ్మప్ప బజరమ్మ రాముడు దానయ్య మద్దిలేటి హాలీం పాషా దానయ్య అసలు నర్సింహులు నరసప్ప పరంజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## గుంతల మయమైన రోడ్లకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలి

. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డిమాండ్.....ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు కొణిజర్ల మండలం పల్లిపాడు జమ్మి కొయ్య బంజర రాంపురం లక్ష్మీపురం గుబ్బగుర్తిలలో అధిక వర్షాలకు గుంటలమయమై ప్రమాదకరంగా మారినయని రోడ్లు భవనాల శాఖ అధికారులు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కొనిజర్ల మండల కమిటీ కార్యదర్శి తడకమళ్ళ సీతారాములు నాయకులు పాశం అప్పారావు,నూణావత్ శ్రీనివాస్ రావు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఖమ్మం నుండి కొత్తగూడెం పాల్వంచ భద్రాచలం మణుగూరు వెళ్లే వాహనాలు రద్దీగా ఉండటం వలన రోడ్లు గుంటల మాయమై రాత్రి వేళల్లో ప్రమాదాలు జరిగే పరిస్థితులు ఎక్కువగా ఉన్నాయని, ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని జిల్లా అధికారులు తక్షణమే స్పందించి నిధులు కేటాయించి మరమ్మతులు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమానికి ఉద్యమించాల్సి వస్తుందని వారు తెలిపారు. అదేవిధంగా మండలంలో కొనిజర్ల నుండి అన్నవరం చెరువు దగ్గర మల్లుపల్లి బ్రిడ్జి దగ్గర రోడ్డు గుంటల మాయమైందని వారు తెలిపారు. గుబ్బగుర్తి నుండి ఎల్లన్న నగర్ విక్రమ్ నగర్ వెళ్లే రోడ్డు కూడా పూర్తిగా వర్షాలకు కుంటలను తలపిస్తూ బురదమయమైనదని అధికారులు మరమ్మతులు చేపట్టాలని వారు కోరారు.ఇట్లు తడకమల్ల సీతారాములు కార్యదర్శి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కొనిజర్ల మండల కమిటీ



## నెక్కొండ ల్యాండ్రీ షాప్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా రామారపు రాము



ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి వరంగల్ జిల్లా నెక్కొండ మండల ల్యాండ్రీ షాపు అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవం మండల ల్యాండ్రీ షాప్స్ అసోసియేషన్ అధ్యక్షులు నెక్కొండ కు చెందిన రామారపు రాము ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు నెక్కొండ పట్టణంలో మంగళవారం నిర్వహించిన అసోసియేషన్ సమావేశంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కమిటీ ఎన్నికల్లో అధ్యక్షులుగా రాము, మిగతా కమిటీ బాధ్యులను ఏకగ్రీవంగా ఎనుకున్నారుకమిటి గౌరవ అధ్యక్షులు రామరపు వీరస్వామి, బండి రామస్వామి, ఉపాధ్యక్షులుగా రామారపు శ్రీమన్నారాయణ, రామారపు భద్రయ్య, ప్రధాన కార్యదర్శిగా బండి నరేష్, కోశాధికారిగా పోట్లపల్లి వీరస్వామి, కార్యదర్శులుగా పైండ్ల సురేష్, రాయరాకుల సాంబయ్య, ఆడిటర్లుగా రామారపు విజేందర్, రామారపు విజయ్, ముఖ్య సలహాదారులుగా పైండ్ల కుమారస్వామి, మునుకుంట్ల వెంకన్న, సభ్యులుగా రామారపు రమ, రామారపు యాకమ్మ, పొట్లపల్లి భరత్ లు ఎన్నికయ్యారు ఈ సందర్భంగా అధ్యక్షులు రాము మాట్లాడుతూ ప్రభుత్వం లాండ్రీ షాపులకు విద్యుత్ ఇస్త్రీ పెట్టెలను ఉచితంగా పంపిణీ చేయడంతోపాటు ప్రభుత్వ రుణాలను అందించి ఆర్థిక తోడ్పాటును అందించాలని కోరారు తన ఎన్నికకు సహకరించిన అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






## చేతిగోటి మీద అతిచిన్న బతుకమ్మ నిర్మంచిన రామరాజు

గజ్వేల్ సెప్టెంబర్ 23 ( ప్రజా గొంతుక )బతుకమ్మ వేడుకల్లో ఒక్కొక్కరు ఒక్కొక్క విధంగా బతుకమ్మను తయారుచేసి వారి కళను ప్రదర్శిస్తారు. అదే విధంగా మంగళవారం చేతిగోటి మీద అతి చిన్న బతుకమ్మను చిత్రించి మంగళవారం నాడు ఆవిష్కరించి అందరిని అబ్బుర పరిచిన సిద్దిపేట జిల్లా గజ్వేల్ కు చెందిన శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... భారీ బతుకమ్మలు ఎన్నో చిత్రించానని ఈసారి అతి చిన్న బతుకమ్మకు శ్రీకారం చుట్టానన్నాడు. ఈ బతుకమ్మకు బంగారం, వెండివర్ణం గల పూసలను ఉపయోగించానన్నాడు. తెలంగాణ ఆడపడుచులకు అంకితం ఇస్తున్నానని తెలియజేసారు.

## -శాంతినగర్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ...



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23 (ప్రజా గొంతుక):వార్షిక తనిఖీలలో భాగంగా శాంతినగర్ పోలీసు స్టేషన్ ను ఇన్స్పెక్షన్ చేసిన జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు, ఐ పి ఎస్ పోలీసు స్టేషన్ ఆవరణ పరిశుభ్రత, రికార్డ్స్ మెంటేనేన్స్, సిబ్బంది కిట్ ఆర్టికల్స్ పరిశీలన,పిర్యాదు దారులతో గౌరవం తో మేలుగుతూ వారి సమస్యల పై తక్షణమే స్పందించాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు, ఐ పి ఎస్ గారు పోలీస్ అధికారులకు, సిబ్బందికి సూచించారు.వార్షిక తనిఖీలలో భాగంగా జిల్లా ఎస్పీ గారు నేడు శాంతి నగర్ పోలీసు స్టేషన్ ను సందర్శించి సిబ్బంది యూనిఫామ్ టర్న్ ఔట్, స్టేషన్ రికార్డ్స్, పరిసరాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా శాంతి నగర్ పోలీసు గౌరవ వందనం స్వీకరించి, డీఎస్పీ, సిఐ తో కలిసి స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు.అనంతరం స్టేషన్ పరిసరాల శుభ్రత, సిబ్బంది బ్యారక్స్, స్టేషన్ రికార్డుల మెంటేనేన్స్ ను పరిశీ లించారు. సిబ్బంది కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేస్తూ.. కిట్ ఆర్టికల్స్ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న స్వాధీనం చేసుకున్న/ కేసులో ఉన్న వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ రికార్డు లను తనఖీ చేస్తూ ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తును చేయాలని, ఆస్థి సంబంధిత నేరాలకు సంబంధించి, అధిక నేరాలు జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పార్ట్స్ లు గా గుర్తించి, పగలు, రాత్రి బీట్ డ్యూటీల ద్వారా నిఘా కట్టుదిట్టం చేయాలని సూచించారు. రిసీప్షన్ సిబ్బంది స్టేషన్ కు వచ్చిన ప్రతి దరఖాస్తును ఆన్లైన్ లో నమోదు చేయాలని, ఫిర్యాదిదారులతో మర్యాదగా మాట్లాడాలని అన్నారు. విలేజ్ పోలీసు అధికారులు తమకు కేటాయించిన విలేజ్ పై పూర్తి అవగాహన ఉండాలని, గ్రామ పెద్దలతో యువతతో సత్సంబంధాలను కలిగి ఉండాలని అన్నారు. స్టేషన్ పరిదిలో గల రౌడీ, సస్పెక్ట్ హిస్టరీ షీటర్లను చెక్ చేస్తూ ఆన్లైన్ రికార్డు లో నమోదు చేయాలన్నారు. అనుమానిత వ్యక్తులను పాపిలోన్ డివైస్ ను వినియోగించి, వేలిముద్రాలను చెక్ చేస్తూ.. పాత నేరస్తులను గుర్తించాలని అన్నారు. నేరాల అదుపులో, జరిగిన నేరాలను ఛేదించడంలో ఉపయోగపడే సిసి కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరిస్తూ.. ప్రజలే స్వచ్ఛందంగా సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని అన్నారు. స్టేషన్ రికార్డులైన పార్ట్ 1 – 5 పెండింగ్ లేకుండా చూడాలని, సిబ్బందికి వర్టికల్ వారీగా విధులను కేటాయించాలని ఎస్.హెచ్.ఓ కు సూచించడం జరిగింది. రోడ్డు ప్రమాదాల నివారణకు, సైబర్ నేరాల నివారణకు వివిధ స్కూల్స్ కళాశాలలు, పని ప్రదేశాలలో కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా అవగాహన కల్పించాలని అన్నారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా ప్రతి రోజు వాహానాల తనిఖీ నిర్వహిస్తూ, ట్రాఫిక్ నియమాలు పాటించని వాహణదారులపై చర్యలు తీసుకోవాలని, అనుమానిత వాహనాలను అదుపులోకి తీసుకోవాలని అన్నారు. బ్లూ కోల్ట్స్ సిబ్బంది ప్రతి పాయింట్ ను తనిఖీ చేయాలని, డైల్ –100 కాల్స్ కు త్వరితగతిన స్పందించాలని సూచించారు. మారుతున్న సమాజానికి అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర పోలీసుశాఖ అందుబాటులోకి తీసుకువచ్చిన సీసీటీఎన్ఎస్ – 2.0, పిటిషన్ మేనేజ్మెంట్ సిస్టమ్, టీఎస్–కాప్, హెచ్ఆర్ఎంఎస్, ఈ–సాక్ష్య, టెక్ డాటం, ఐరాడ్ దర్పణ్, సీఈఐఆర్, సైబర్ క్రైమ్ నేరాల నియంత్రణ, సీడీఆర్, సిఇఐఆర్ పోర్టల్, పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్, బాడీ ఓన్ కెమెరాల వంటి సాఫ్ట్వేర్ అప్లికేషన్లు నేరాల అదుపునకు, జరిగిన నేరాలను ఛేదించడానికి ఉపయోగకరంగా ఉన్నాయని, అన్ని అప్లికేషన్లపై పూర్తి స్థాయిలో పట్టు సాధించి, నేరాల నియంత్రణలో కీలకంగా వ్యవహించాలని సిబ్బందికి సూచించడం జరిగింది, ఇప్పుడు నేర్చుకున్న పని మీ సర్వీస్ మొత్తంఉపయో గపడుతుం దన్నారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ.. విధి నిర్వాహణలో అంకిత భావంతో పని చేయాలని. ఎవరికీ కేటాయించిన విధులను వారు సక్రమంగా నిర్వర్తించినప్పుడే పోలీసు శాఖకు మంచి పేరు వస్తుందని అన్నారు. డ్యూటీ పరంగా లేదా వ్యకిగతంగా ఎలాంటి సమస్య ఉన్న నేరుగా నా దృష్టికి తీసుకురావొచ్చు అన్నారు. ఒకే చోట పని చేస్తున్నప్పుడు ఫ్రెండ్స్ లాగా కలిసి మెలసి ఉండాలని, పాజిటివ్ ఆలోచనలతో పని చెయ్యాలని అన్నారు. ప్రజలు పోలీస్ యూనిఫామ్ కు ఎంతో గౌరవం ఇస్తారో అంతే గౌరవం తో బాధ్యతగా విధులు నిర్వహించాలని అన్నారు. విధులను, పర్సనల్ లైఫ్ ను బాలన్స్ చేసుకొని ముందుకెళ్లాలని సూచించారు. పోలీస్ స్టేషన్, రికార్డుల మెయింటనెన్స్, సిబ్బంది పని తీరు పై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ తనిఖీ లలో ఎస్పీ గారి వెంబడి డి. ఎస్పీ మొగిలయ్య, శాంతినగర్ సీఐ టాటా బాబు, ఎస్సై నాగ శేఖర్ రెడ్డి ఉన్నారు.

## డీసీపీని మర్యాదపూర్వకంగా కలిసిన సహస్ర ఫౌండేషన్ చైర్మన్ శివప్రసాద్



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ భువనగిరి జిల్లా డిసిపి అక్షాంశ్ యాదవ్,ఐపిఎస్ ని ఆయన కార్యాలయంలో సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చినుకని శివప్రసాద్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ రాష్ట్రమంతా సహస్ర ఫౌండేషన్ చేపడుతున్న పరిసేవ కార్యక్రమంలో గురించి వారికి వివరించారు.చేపడుతున్న కార్యక్రమాలపై సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చినుకని శివప్రసాద్ ను అభినందించారు.అనంతరం డీసీపీకి హెూమియో వ్యాధి నివారణ ఔషధాలు అందించారు.కార్యక్రమంలో సహస్ర ఫౌండేషన్ చీఫ్ అడ్వైజర్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

## చెన్నారావుపేట మండల బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించనున్న నర్సంపేట మాజీ శాసనసభ్యులు శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి.



వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 23 సెప్టెంబర్ 2025.తేదీ 24-09-2025 రోజున చెన్నారావుపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నూతన కార్యాలయం ను మన అభిమాన నాయకుడు నర్సంపేట అభివృద్ధి ప్రదాత, గౌరవ మాజీ శాసనసభ్యులు శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రారంభోత్సవం చేయడం జరుగుతుంది.ఉదయం 8:30 గంటలకు జరగబోయే ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, అభిమానులు, శ్రేయోభిలాషులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బాల్నే వెంకన్న గారు పిలుపునిచ్చారు.కావున మాజీ జెడ్పిటిసి,మాజీ ఎంపీపీ,సొసైటీ చైర్మన్లు,మండల అధికార ప్రతినిది, మండల ఉపాధ్యక్షులు,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లు,సొసైటీ డైరెక్టర్లు,మండల ప్రధాన కార్యదర్శిలు, మండల ప్రచార కార్యదర్శిలు,కార్యదర్శులు,మండల కోశాధికారి,మండల యూత్ ప్రెసిడెంట్, మండల మాజీ ప్రజా ప్రతినిధులు,మాజీ సర్పంచ్లు,మాజీ ఎంపీటీసీలు,మండల బాధ్యులు, క్లస్టర్ బాధ్యులు.అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు,మాజీ వార్డ్ మెంబర్లు, గ్రామ కమిటీ నాయకులు,మండల నాయకులు,అన్ని గ్రామాల యూత్ నాయకులు,ముఖ్య కార్యకర్తలు, నాయకులు,బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు. అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా మనవి, అందరూ సమయానికి హాజరు కావాల్సిందిగా మనవి.గమనిక : మీడియా మిత్రులు,ఎలక్ట్రానిక్ మీడియా హాజరు కావాల్సిందిగా విజ్ఞప్తి. మీ బాల్నే వెంకన్నబీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చెన్నారావుపేట మండలం.

## అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలీ




జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజా గొంతుక (మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 22 )మంగళవారం హవేలీ ఘన్పూర్ మండల కేంద్రంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ భవన నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా భవన నాణ్యత ప్రమాణాలు, మిగిలి ఉన్న పనులపై పూర్తి చేయవలసిన పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధంగా ఉంచాలని అన్నారు.. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లో అత్యాధునిక సాంకేతిక విద్య అందించి ఉపాధి అవకాశాలు మెరుగుపరిచే దిశగా ముందుకు పోతున్నామని ఈ సందర్భంగా కలెక్టర్ వివరించారు.ఈ కార్యక్రమంలో ఐటిఐ ప్రిన్సిపల్ శ్రీనివాస్, ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ జోనల్ మేనేజర్ అనురాధ, డి .ఈ రాందాస్, ఎలక్ట్రికల్ డి ఈ వాణిలత సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ కు జన్మదిన శుభాకాంక్షలు తెల్పిన కర్క నాగరాజు



కూకట్పల్లి సెప్టెంబర్ 23 ( ప్రజా గొంతుక )శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గ ఐ.యన్.టి.యు.సి అధ్యక్షులు కర్క నాగరాజు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకన్న , కర్క మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## సాయిగౌతమిజూనియర్కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట : జిల్లా కేంద్రంలోని నేషనల్ హైవే సర్వీస్ రోడ్డులోని సాయి గౌతమి జూనియర్ కళాశాలలో మంగళవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు.రంగు రంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలతో విద్యార్థినిలు బతుకమ్మ పాటలు పాడుతూ ఆడారు.విద్యార్థులు,అధ్యాపకులు కలిసి చేసిన కోలాటాలు,నృత్యాలు ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా ఆ కళాశాల కరస్పాండెంట్ ఎం.భగవాన్ రెడ్డి, ప్రిన్సిపాల్ వై.లక్ష్మయ్య గౌడ్, డైరెక్టర్ టీ.సోమిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ అని అన్నారు.బతుకునిచ్చే అమ్మ బతుకమ్మ అని కొనియాడారు.ప్రకృతిని పూజించే గొప్ప సంప్రదాయం తెలంగాణ సొంతమని అన్నారు.ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా పూలను పూజిస్తామని తెలిపారు.తీరొక్క పూలతో బతుకమ్మలను అలంకరించి పూజలు చేయడం ఆనవాయితీగా వస్తుందన్నారు.తెలంగాణ ఆడపడుచులు అందరూ చిన్న పెద్ద అనే తేడా లేకుండా సంతోషంగా జరుపుకునే పెద్ద పండుగ బతుకమ్మ అన్నారు.విద్యార్థులకు మన సంస్కృతి సంప్రదాయాలపై అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## వ్యాపారస్తులందరూ ట్రేడ్ లైసెన్స్ చెల్లించాలి.. కమిషనర్

పురపాలక సంఘం హాలియా ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/షేక్ షాకీర్: హాలియా:సెప్టెంబర్:23 నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా మున్సిపాలిటీలోని వ్యాపారస్తులందరు మీ యొక్క వ్యాపార ట్రేడ్ లైసెన్స్ ఫీజు చెల్లించగలరు లేనియెడల 01.10.2025 నుండి 50 శాతం పెనాల్టీ జమవుతుంది. కావున ఇంకా చెల్లించని వ్యాపారస్తులు మీ వద్దకు వచ్చే బిల్ కలెక్టర్ గాని లేదా పురపాలక సంఘం హాలియా కార్యాలయానికి వచ్చి ట్రేడ్ లైసెన్స్ ఫీజు చెల్లించి రసీదు పొందగలరు.

## వరద ముంపు ప్రాంతాల్లో ప్రజల రక్షణకు చర్యలు

–నిజాంపేట్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి బైరుని చెరువులోకి వరద భారీగా చేరిందని చెరువు పరిసర ప్రాంత ప్రజలకు వరద ముప్పు తలెత్తడంతో వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలనే అంశంపై నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి సంబంధిత అధికారులతో చర్చించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.... ప్రజల ప్రాణ భద్రతే మా ప్రాధాన్యత దీనిపై అధికారులు వెంటనే స్పందించి స్థానిక నాయకుల సహకారంతో చెరువు పరిసర ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే చర్యలు చేపట్టారని తెలిపారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం24 సెప్టెంబర్2025

## త్వరలో జిల్లాలోని అన్ని హెూటల్స్ రెస్టారెంట్లను ఆకస్మిక తనిఖీలు నిర్వహించి,నిబంధనలు పాటించిన వారిపై కఠినచర్యలు





ప్రజా గొంతుక (మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 22) ఆహారం కలుషితం కారణంగా రామాయంపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్లోచికిత్సలు పొందుతున్న వారిని పరామర్శించిన కలెక్టర్.ఆరోగ్య పరిస్థితిపై వైద్యాధికారులను ఆరా తీసిన కలెక్టర్నాణ్యమైన వైద్య చికిత్సలు అందడంతో విద్యార్థులందరూ సేఫ్ జోన్ లోకి వెళ్లడం జరిగిందనిప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలలో పరిశుభ్రమైన వంట ప్రాధాన్యతనిస్తూ ఆహారం కలుషితం కాకుండా విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ యాజమాన్యాలను ఆదేశించారు.మంగళవారం రామాయంపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను పరిశీలించి కలుషిత ఆహారం వల్ల విద్యార్థుల అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిపై వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చేగుంట మండలం ఇబ్రహీంపూర్ మదర్ శాల ముస్లిం ప్రైవేట్ వసతి గృహంలో బీహార్ రాష్ట్రానికి సంబంధించి పిల్లలు 25 మంది వసతి పొందుతున్నారని 23-09-2025 సోమవారం రాత్రి వారు తీసుకున్న భోజనంలో నాణ్యత లోపించి 10 మంది వాంతులు, విరోచనాలతో అస్వస్థత గురి కావడం జరిగిందని పదిమంది తీవ్ర అస్వస్థతను దృష్టిలో పెట్టుకుని 108 అంబులెన్స్ లో రామాయణం పేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్కు తరలించడం జరిగింది అన్నారు తక్షణ సహాయ చర్యలపై వారి ఆరోగ్య పరిస్థితి మెరుగుపడే వరకు వైద్య సేవలు అందించాలని రామాయంపేట వైద్యాధికారులకు అధికారులకు సూచించడం జరిగిందని కలెక్టర్ వివరించారు. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని అన్నారు. కలుషిత ఆహారం సంఘటనపై పూర్వోపరాలు తెలుసుకోవడానికి మెడికల్ బృందాన్ని కమిటీగా ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. కమిటీ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు చేపడతామన్నారు. జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు, విద్యాసంస్థలు, హెూటల్స్ రెస్టారెంట్లను ఆహారం పరిశుభ్రతలో భాగంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు.ఆరోగ్యంగా ఉండటానికి వంటగదిని, ఆహారాన్ని శుభ్రంగా ఉంచుకోవడం. ఆహారాన్ని వండే ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవడం, పాత్రలు, కట్టింగ్ బోర్డులను శుభ్రంగా ఉంచడం, తాజా పదార్థాలను వాడటం, వండిన ఆహారాన్ని సరైన ఉష్ణోగ్రతలో నిల్వ చేయడం వంటివి పరిశుభ్రమైన వంటలో ముఖ్యమైనవిగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రామాయంపేట తాసిల్దార్ రజని, డాక్టర్ శివ దయాల్, వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ పోతుగంటివీరా చారికి

### జాతీయ సాహితీ కిరీటి అవార్డుకు ఎంపిక




ప్రజా గొంతుక న్యూస్, (సెప్టెంబర్ 23) సూర్యాపేట: నిరంతర సాహితీ కార్యక్రమాలతో ప్రపంచంలోనే అతిపెద్ద సాహితీ సంస్థగా పేరుంది సాహితి చరిత్రలో ప్రభంజనం సృష్టిస్తున్న ఐ.ఎస్.ఓ గుర్తింపు పొందిన మొట్ట మొదటి సాహితీ సంస్థ,నాన్ స్టాప్ కార్యక్రమాలతో 36 ప్రపంచ రికార్డులు సాధించిన ఏకైక సాహితీ సంస్థ శ్రీ శ్రీ కళా వేదిక, తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ రికార్డు, తెలుగు రైటర్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలోతెలుగు భాష,తెలుగు సంస్కృతి, తెలుగు వైభవం తెలుగు సాహిత్యం, తెలుగుకళల పరిరక్షణ కోసం శ్రీ శ్రీ కళా వేదిక మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ సారథ్యంలో నిరంతరం సాహిత్య సామాజిక సేవా కార్యక్రమాలతో ప్రభంజనం సృష్టిస్తున్న శ్రీ శ్రీ కళావేదిక సాహితీ పట్టాభిషేక మహెూత్సవం -2025- సెప్టెంబర్ 28 ఆదివారం నాడు బిర్లా ఆడిటోరియంలో హైదరాబాదు నందు సాహితీ పట్టాభిషేక మహెూత్సవ జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో సూర్యాపేట పట్టణానికి చెందిన కవి,రచయిత, సామాజిక కార్యకర్త, సాహితీ రత్న డా.పోతుగంటి వీరాచారి,అక్షర సేవలను గుర్తించి,సాహిత్య సంస్కృతిక తపనను, సృజనాత్మకత ప్రతిభను గుర్తించి, తెలుగు సాహిత్యానికి చేస్తున్న అమూల్యమైన కృషికి గౌరవార్థం, జాతీయ సాహితీ కిరీటి పురస్కారానికిలిఎంపిక చేసినట్లు శ్రీ శ్రీ ప్రపంచ తెలుగు సంస్కృతిక కళావేదిక,జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా పోతుగంటి వీరాచారి మాట్లాడుతూ ఈ పురస్కారానికి ఎంపిక చేసిన శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డా. కత్తిమండ ప్రతాప్, జాతీయ అధ్యక్షురాలు జి. ఈశ్వరీ భూషణం, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్. టి. పార్థసారథి మరియు జాతీయ, జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వీరాచారిని కవి మిత్రులు బంధు మిత్రులు అభినందించారు.

## రాజోలి బ్రిడ్జికి.. ప్రమాదం..




– పట్టించుకుని అధికారులు. – జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధిసెప్టెంబర్ 23 ( ప్రజా గొంతుక): భారతీయ జనతా పార్టీ రాజోలి మండల అధ్యక్షులు కే.శశికుమార్ ఆధ్వర్యంలో స్థానిక ప్రజలతో కలిసి రాజోలిలోని పెద్ద వాగుపై నిర్మించిన బ్రిడ్జిని సందర్శించారు.ఈ సంద ర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు సంజీవ రెడ్డిమాట్లాడుతూ..రాజోలి మండల కేంద్రంలో హై లెవెల్ బ్రిడ్జిపై ప్రస్తు తం గుంతలు ఏర్పడడం సైడ్ కున్న మట్టి గుంతలు ఏర్పడడం జరిగింది లైట్లు లేకపోవడం వల్ల, రాత్రి వేళల్లో పూర్తిగా దీనివలనవాహనదారులు, పాదచారులు, ముఖ్యంగా వృద్ధు లు, మహిళలు, చిన్న పిల్లలు తీవ్రం గా ఇబ్బందులు ఎదు ర్కొంటు న్నారు. మరమతులు చేయాల్సిం దిగా అధికారులను కోరుతున్నాం గుంతలు ఉన్న బ్రిడ్జిపై పిచ్చి కారణంగా వాహనాలు సరిగా కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయి. గత కొద్ది రోజుల్లోనే పలువురు చిన్నపాటి ప్రమాదాలకు గురైనట్లు సమాచారం. దీని వల్ల ప్రజల్లో భయం, అసహనం పెరిగింది. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు బ్రిడ్జిని దాటేందుకు భయపడు తున్నారు. నిత్యం వేల సంఖ్యలో వాహనాలు వెళ్తుంటాయి రెండు రాష్ట్రాల తెలంగాణ ఆంధ్రప్రదేశ్ పక్కనే ఎన్ హెచ్ 44 నేషనల్ హైవే నిత్యం వేల సంఖ్యలోన వెహికల్స్ వస్తుంటాయి కొన్ని వెహికల్స్ హెవీ లోడ్ తోనా వెళ్తున్న అధికారులు ఎలాంటి పట్టించుకోవడం లేదు టిప్పర్లు తిరగడం వలన గుంతలు ఏర్పడి బ్రిడ్జికి ప్రమాదం పోచి ఉంది ఉన్నంత అధికారులు సంప్రదించి మరమ్మత్తులు చేయాల్సిందిగా కోరుకుంటున్నాంరాత్రివేళల్లో సురక్షితంగా ప్రయాణం చేయవచ్చు ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గుతుంది వృద్ధులు, మహిళలు, పిల్లలు భయపడకుండా వెళ్లగలరు వాహనదారులకు స్పష్టంగా దారి కనిపించి, ప్రయాణం సులభమ వుతుంది అత్యవసర పరిస్థితుల్లో వైద్య సహాయం అందించేందుకు సౌకర్యంగా ఉంటుంది.ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి, వెంటనే చర్యలు తీసుకోవాలి.అందువల్ల, ప్రజల ప్రాణాలకు సంబంధించిన ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి నాణ్యమైన మరమ్మత్తులు ఏర్పాటు చేయాలని, భారతీయ జనతా పార్టీ ప్రజల తరఫున ప్రభుత్వాన్ని మరియు అధికారుల కు మనవి చేస్తున్నాము.ఈ కార్యక్ర మంలో ప్రధాన కార్యదర్శి గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.



## -పార్దివదేహాలకు పూలమాల వేసి,నివాళులర్పించిన...

బాసు హనుమంతు నాయుడు -జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23 (ప్రజా గొంతుక):గద్వాల నియోజకవర్గం ధరూర్మండలం జాంపల్లి గ్రామంలో ఫర్టిలైజర్ సుధాకర్ తల్లి చెన్నమ్మమరియు కె.టీ.దొడ్డి మండలం నందిన్నెగ్రామంలో ఎద్దుల వెంకన్నఅనారోగ్యంతో మృతిచెం దారు.విషయం తెలుసుకొని వారి స్వగృహాలకు వెళ్లి,పార్థివదేహాలకు పూలమాలవేసి,నివాళులుఅర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించారు.వీరి వెంట,బీచుపల్లి,మోనేష్,వెంకటేష్ నాయుడు,హర్ష,శ్రీరాములు,గోవిందు,మహదేవప్ప,చిన్న,శ్రీనివాసులు,తిమ్మప్ప తదితరులు ఉన్నారు.

## ఆశ్రమ పాఠశాల 339 ఉపాధ్యాయుల జీతాల పెంపుదలకు కృషి చేస్తా..



పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి. కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్లేన్ ఎరియా పరిధిలో ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యాబోధన చేస్తున్న 339 మంది అకాడమీక్ ఇన్స్ట్రక్టర్ ఉపాధ్యాయుల వేతనాలను సిఆర్టి ఉపాధ్యాయులతో సమానంగా వేతనాలు పెంచాలని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించినారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ మాకు తక్కువ జీతాలు ఇచ్చి మమ్మల్ని శ్రమదోపిడికి గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రెండు సార్లు ఫైనాన్స్ డిపార్ట్మెంట్ లో మా యొక్క ఫైల్ రిజాక్ట్ చేయడం జరిగింది.ఐనా విశ్రమించని శ్రామికులుగా పట్టు వదలకుండా మూడవ సారి మళ్ళీ ఫైనాన్స్ డిపార్ట్మెంట్ కు ఫైల్ పంపడం జరిగింది.తక్కువ జీతంతో గిరిజన బిడ్డలకు విద్యా బోధన చేస్తు మా కుటుంబాలను పోసించడానికి భారంగా మారిందని కన్నీళ్లు వ్యక్తపరిచారు.మా పైన దయఉంచి ఇప్పుడు ఫైనాన్స్ డిపార్ట్మెంట్ లో ఉన్న జీతాల పెంపుదల ఫైల్ ను రాష్ట్ర కార్యదర్శి సందీప్ సుల్తానియా తో సంప్రదించి,ఆర్థిక శాఖ,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు పంపించి మా 339 మంది ఉపాధ్యాయుల కుటుంబాలకు న్యాయం జరిగేలా చూడాలని విన్నవించారు. వెంటనే ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఈ విషయాన్ని స్పందించి మీ యొక్క జీతాల పెంపుదల సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.గత 10 సంవత్సరాల నుండి చాలి చాలని జీతాలతో మీ యొక్క కుటుంబాలను పోషించుకోలేక బాధపడుతున్నారని అర్థం చేసుకున్నారు.ఈ వరం రోజులలో మీ సమస్యను పరిష్కరించి తగిన న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్.ఆంజనేయులు ముదిరాజ్, వికారాబాద్ జిల్లా గిరిజన ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయ బృందం సతీష్,ఘంటసాల పెంటయ్య,కృష్ణయ్య,నర్సింలు,పురుషోత్తం,గోపాల్,రాజు, హనుమంతు తదితరులు ఉన్నారు.



## శుభకార్యంలో పాల్గొన్న బండారి గంగాధర్.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 23: మెదక్ జిల్లా.శివంపేట మండలం, పిల్లుట్ల గ్రామానికి చెందిన పిల్లి నరసింహులు కూతురు ప్రత్యూష కొడుకు తొట్టెల నామకరణ మహెూత్సవంలో పాల్గొన్న బిసి నాయకులు కాంగ్రెస్ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్.మరియు బిజిఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






## బలవంతంగా భూసేకరణ జరపడాన్ని వెంటనే నిలిపివేయాలి

వలిగొండ ప్రజా గొంతుక కార్పోరేటర్లకు వేల కోట్లు కట్టబెట్టే విధంగా పేదల దగ్గర బలవంతంగా భూసేకను జరపడాన్ని వెంటనే నిలిపివేయాలని ఎండి జాంగిర్ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అన్నారు మంగళవారం వలిగొండ మండల కేంద్రంలో సిపిఎం మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతులకు హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మొదట చేసిన అలైన్మెంట్ను మార్చి మరో ప్రాంతం గుండా అలైన్మెంట్ చేయడానికి కార్పొరేటర్లకు అనుకూలంగా చేసిందని విమర్శించారు అలైన్మెంట్ మార్పు తదితర సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టతనివ్వాలని ఆయన డిమాండ్ చేశారు రైతులతో మాట్లాడకుండా గ్రామసభ నిర్వహించకుండా భూసేకరణ ఎలా చేస్తారని ఆయన అన్నారు బలవంతంగా భూములు తీసుకోవాలని ప్రయత్నం చేస్తే రైతుల నుండి ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మార్టూరు బాలరాజ్ జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య మండల కార్యదర్శి సిరపంగి స్వామి కవీడే సురేష్ ఈర్లపల్లి ముత్యాలు మెరుగు వెంకటేశం తుర్కపల్లి సురేందర్ కూర శ్రీనివాస్ గాజుల ఆంజనేయులు కల్కూరి రామచందర్ భూమి మాధవి జంగయ్య లక్ష్మీనారాయణ దొడ్డిబిక్షపతి గర్దాస్ నరసింహ రాధారపు మల్లేశం వేముల నాగరాజు గూడూరు బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు



## లక్ష్మీపారా మెడికల్ కళాశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: జిల్లా కేంద్రంలోని మూడో రోజు ముద్దపప్పు బతుకమ్మ సందర్భంగా లక్ష్మి పారా మెడికల్ అండ్ తిరుమల స్కూల్ ఆఫ్ నర్సింగ్ కళాశాలలో వేడుకలను మంగలవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థినీలు సేకరించిన తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి ఒక చోట చేరి కోలాటాలతో నృత్యాలు చేస్తూ పాటలు పాడారు. అనంతరం మిని ట్యాంక్బండ్ సద్దుల చెరువులో బతుకమ్మను నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ శాతరాజుపల్లి రాము మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి ప్రతిరూపమైన బతుకమ్మ గొప్పతనం ప్రతి విద్యార్థినికి తెలిసేలా ప్రతి యేటా గత పదేళ్ళుగా బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ చిలువేరు రమేష్, కంచర్ల రాము, అధ్యాపకులు సరిత, హుస్సేన్, దీపిక, అనూష, కల్యాణ్, ఉపేంద్ర, ఉపేందర్, మమత తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ తూర్పులో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్

-50 మైనారిటీ కుటుంబాలు బిఆర్ఎస్ లో చేరిక-వరంగల్ తూర్పు నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ చరిత్రలో విప్లవత్మక మార్పును చేపట్టడం జరిగినది -పార్టీ భవిష్యత్తు -కార్యకర్తల చేతుల్లోనే-గ్రేటర్ వరంగల్ తొలి మేయర్ మరియు వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధిలోని 41వ డివిజన్లో బీఆర్ఎస్ పార్టీ చరిత్రలో కొత్త అధ్యాయం లిఖించబడింది.ఇకపై వరంగల్ తూర్పు నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరదలచిన ప్రతి ఒక్కరూ,ఆయా డివిజన్ల ముఖ్య కార్యకర్తల సమిష్టి తీర్మానం మేరకే పార్టీలో చేర్చబడతారని స్పష్టంచేయబడింది.అనంతరం నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ...ఈ నిర్ణయం ద్వారా కార్యకర్తలకు ఉన్నత గౌరవం లభిస్తుంది.పార్టీ వ్యవస్థలో పారదర్శకత పెరుగుతుంది.వ్యక్తిపరమైన ఆధిపత్యం తగ్గి సమిష్టి బలం పెరుగుతుంది.వరంగల్ తూర్పు



నుండి ప్రారంభమైన ఈ విప్లవాత్మక మార్పు కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు భవిష్యత్తులో సరైన న్యాయం జరగనుంది.కార్యకర్తలకు విశ్వాసం మరియు నమ్మకం పెరుగుతుంది.కార్యకర్తలే బలం,కార్యకర్తలే నిర్ణయం!బీఆర్ఎస్లో చేరాలంటే%ా% కార్యకర్తల గౌరవమే ప్రవేశ ద్వారం!కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అన్న సత్యానికి నిలువెత్తు నిదర్శనం బీఆర్ఎస్!"అని నరేందర్ అన్నారు.పై నిర్ణయాల ప్రకారం ఈరోజు 41 డివిజన్లోని ముఖ్య కార్యకర్తల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని కొత్తవారిని గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం.బిఆర్ఎస్ పార్టీలో చేరిన ముఖ్యులు మహమ్మద్ మసూక్,యాకూబ్, బియబాని,యాకూబ్ పాషా,నూరుద్దీన్,యాకూబ్ పాషా అఫ్జల్,మాసూక్,ఆసన్,ఖాజా అల్లావుద్దీన్,అంకుష్,మైనారిటీ నాయకులు ఈ సమావేశంలో 41వ డివిజన్ ఇంచార్జిలు,ప్రముఖ నేతలు,యువజన నాయకులు,మహిళా నాయకురాళ్లు మరియు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.




## గాన గంధర్వుడు ఎస్పీ బాలసు బ్రహ్మాణ్యం స్మారక పాటల పోటీలు

ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్ గాన గంధర్వుడు స్వర్గీయ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఐదవ వర్ధంతి సందర్భంగా జిల్లాస్థాయి పాటల పోటీలు ఈ నెల 25 న నిర్వహిస్తున్నట్లు మనం వికాస వేదిక అధ్యక్షులు పెద్దిరెడ్డి గణేష్ ఒక ప్రకటనలో తెలియజేశారు.బాల బాలికలకు,పెద్దలకు రెండు కేటగిరీలుగా ఈ పోటీలు నిర్వహించి,ప్రోత్సాహక నగదు బహుమతులు ఇవ్వనున్నట్లు తెలియజేశారు.స్థానిక సృజన కాన్సెప్ట్ స్కూల్ నందు ఉదయం నుండి సాయంకాలం వరకు పాటల పోటీలు జరుగుతాయి.అదే రోజు సాయంకాలం పుర ప్రముఖులచే ప్రశంసా పత్రం జ్ఞాపిక,నగదు పురస్కారం ఇవ్వబడుతుంది.జిల్లాలో సంగీత,సాంస్కృతిక పురోభివృద్ధి ధ్యేయంగా మనం వికాస వేదిక పనిచేస్తున్నట్లు పెద్దిరెడ్డి గణేష్ తెలియజేశారు.ఆ మహా గాయకునికి సూర్యాపేట పట్టణంతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుని వారికి ఆరోజు ఘనమైన నివాళి అర్పించాలనీ కోరారు. కళాకారులలో దాగి ఉన్న ప్రతిభని ప్రోత్సహించాలని ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. పాటల పోటీల నిర్వహణ కు గుండా రమేష్ సహకరిస్తున్నట్లు తెలియజేశారు.



## ఆళ్లపాడు గ్రామంలో పారిశుద్ధ్య పనులను నిర్వహించిన నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు బోనకల్ మండలం ఆళ్లపాడు గ్రామం ఇందిరమ్మ కాలనీ నందు ఎన్ఎస్పి కాలువపై పూర్తిగా పిచ్చి మొక్కలు చెత్తాచెదారంతో కాలవ నీళ్లు లోకి రోడ్లపైకి ప్రవహిస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్న కాలనీవాసులు గత ఎన్నో రోజుల నుంచి తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు దీనిపైన గ్రామపంచాయతీ సెక్రటరీ శ్రీనివాస రావు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుంగ రాములు సహకారంతో కాలవపై పిచ్చి మొక్కలు చెత్తాచెదారం పూడికతీత పనులను చేపట్టి నీరు ఇండ్లలోకి రోడ్లపైకి ప్రవహించకుండా చర్యలు చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ బీసీ సెల్ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కందుల పాపారావు బుంగ నరేష్ వేల్పుల సురేష్ కొమ్ము ప్రసాద్ పస్తం ముత్తిలింగం వేల్పుల రామారావు మొండితోక సురేష్ బేతపూడి చిరంజీవి మండితోక జమలయ కాలనీవాసులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## యాదవ కుల సంఘం ఆధ్వర్యంలో

### సింగరేణి ఆసుపత్రి డివైసిఎంఓ కి సన్మానం.

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ మంగళవారం సింగరేణి ఏరియా ఆసుపత్రి లో ఇటీవల నూతనంగా డివైసిఎంఓగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ మధు కుమార్ యాదవ్ ను పట్టణ యాదవ సంఘం అధ్యక్షుడు పురుషోత్తం గంగులు యాదవ్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.అనంతరం పట్టణ అధ్యక్షుడు మాట్లాడుతూ... యాదవ కులమంటేనే చరిత్ర అని,యాదవులు అన్ని రంగాలలో రాణించాలని,ఇప్పుడున్న సమయంలో యాదవుల ఐక్యత చాలా అవసరమని అన్నారు.ఈ సందర్భంగా డివైసిఎంఓ పట్టణ యాదవ నాయకులకు కృత్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు ఎలవేన గంగన్న యాదవ్,ప్రధాన కార్యదర్శి ఎనగంటి సంపత్ యాదవ్,ఉపాధ్యక్షులు సంగ రవి యాదవ్,పిల్లి సతీష్ యాదవ్, గోగు ప్రకాష్ యాదవ్, సంగబుచ్చయ్య యాదవ్,మాజీ వార్డ్ కౌన్సిలర్ పోలం సత్యం యాదవ్,మోహన్ యాదవ్, తిరుపతి యాదవ్, ఎద్దు శ్రీనివాస్ యాదవ్,ర్యాకల మల్లేష్ యాదవ్,ఆసుపత్రి సిబ్బంది మేకల రాజయ్య యాదవ్,రమేష్ యాదవ్,చేరాలు యాదవ్ లు పాల్గొన్నారు.



## దేవి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ప్రారంభం

వర్ధన్నపేటలో కొలువుదీరిన దుర్గామాత ప్రతిమ ప్రజా గొంతుక వర్ధన్నపేట వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం కేంద్రంలోని దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గామాత నవరాత్రుల్లో భాగంగా రెండో రోజు అమ్మవారు గాయత్రి దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చినది దుర్గామాత అమ్మవారు లోకాలనేలు రక్షించు తల్లి భక్తుల పాలిట వరప్రదాయనిగా మహిళలకు పది కాలాల పాటు పసుపు కుంకుమలతో ముత్తైదువతనాన్ని అందించే తల్లిగా కొలుస్తారు. ప్రతియేటా దసరా పండుగ సందర్భంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వివిధ రూపాల్లో అమ్మవారిని పూజస్తారు తెలంగాన ఆంధ్ర వ్యాప్తంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. ఆశ్వీయుజ శుక్ల ప్రతిపద మొదలుకొని నవమి వరకు తొమ్మిది రాత్రులను నవరాత్రులుగా వ్యవహరిస్తారు. ఆశ్వయుజ పాడ్యమి నుంచి ప్రారంభమయ్యే దేవినవరాత్రి ఉత్సవాలు విజయదశమి వరకు జరుగుతాయి. హిందూ సంప్రదాయంలో శక్తి స్వరూపిణి అయిన పార్వతి అవతారాలలో నవదుర్గలు ముఖ్యమైనవిగా బావిస్తారు. ప్రతీ అవతారం నుంచి మరొక రెండు రూపాలు వెలువడి మొత్తం తొమ్మిది రూపాలలో నవ దుర్గలుగా భావిస్తారు.మహిళలు, పురుషులు ఈ తొమ్మిది రోజుల పాటు కటోర ఉపవాస దీక్షలు నియమనిబంధనలు పాటిస్తూ అమ్మవారిని కొలుస్తారు.ఉదయం, సాయంత్రం విశేష పూజలు నిర్వహిస్తారు.ఈ సంవత్సరం అమ్మవారి ఉద్వాసన కార్యక్రమం పదిరోజులు రావడం విశేషం ప్రతి పన్నెండు సంవత్సరాలకు ఒకసారి ఇలా వస్తుందని వేద పండితులు చెపుతున్నారు.

## మేడారం కి వచ్చిన సీఎం గారికి ఘన స్వాగతం

వెంకటాపురం సెప్టెంబర్ (23) ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ సతీష్ : ములుగు జిల్లా, తాడ్వాయి మండలం,లోని మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర అభివృద్ధి పనులను పర్యవేక్షించడానికి వచ్చిన ములుగు నియోజకవర్గం ఎమ్మెల్యే మంత్రి సీతక్క గారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మేడారం పర్యటనలో ఈరోజు ఎలిఫెంట్ వద్ద రేవంత్ రెడ్డిని మంత్రి సీతక్క తో ఈరోజు ఎలిఫర్డ్ వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని వెంకటాపురం మండలం పిఎసిఎస్ చైర్మన్ చిడం మోహన్ రావు గారు ఘనంగా స్వాగతం పలికారు . సీతక్క గారు మరియు సీఎం రేవంత్ రెడ్డి గారు సమ్మక్క సారలమ్మ గద్దలను దర్శించి మొక్కులు



చెల్లించుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి గారు సంబంధిత అధికారులతో మాట్లాడి. మేడారం మహా జాతర 150 కోట్ల నిధులతో చేపట్టిన పనులను సమీక్షించి పనులు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చారు.రానున్న 100 రోజులలో పనులు పూర్తి చేయాలని అధికారులకు విష నిర్దేశం చేశారు. నూతనంగా నిర్మించే పనుల శంకుస్థాపన మహోత్సవాన్ని ప్రారంభించారు. తర్వాత మీడియా మిత్రులతో విలేకరులతో ఆసియాలోని అతి పెద్ద గిరిజన జాతరగా పేరుగాంచిన మేడారాన్ని సీఎం రేవంత్ రెడ్డి గారు తెలంగాణ కుంభమేళగా వివరించారు.మేడారం జాతర కేవలం గిరిజనుల పండుగ కాదు రాష్ట్ర గౌరవం ప్రజల విశ్వాసానికి ప్రతీక అని ఆయన వ్యాఖ్యానించడం విశేషం. పూజారుల ఆలోచనలకు అనుగుణంగానే అభివృద్ధి పనులు ఉండాలని జాతర తర్వాత కూడా భక్తుల సౌకర్యాలు తరతరాలకు అందుబాటులో ఉండేలా శాశ్వత నిర్మాణాలు మిగలాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇందుకోసం 150 కోట్లు కేటాయించడం ద్వారా మేడారం భవిష్యత్తు రూపు రేఖలు మారుస్తుందని నమ్మకం కలుగుతుంది అని . సీఎం గారు విచ్చేసిన ప్రజలకి మరియు గ్రామస్తులకు మరిన్ని అభివృద్ధి పనులు చేపడతానని వాగ్దానం చేశారు.

## రమహాస్పిటల్ఆధ్వర్యంలోమున్సిపల్ సిబ్బందికి ఉచిత వైద్య శిబిరం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు స్వచ్ఛత హై సేవ- 2025 కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మధిర మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ మరియు రమ ప్రసూతి మరియు జనరల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది కి హెల్త్ క్యాంప్




నిర్వహించి పలు రక్త పరీక్షలు బిపి మరియు షుగర్ టెస్ట్ లు చేయడం జరిగినది.ఈ క్యాంప్ లో డాక్టర్ పి. మనోరమ రెడ్డి హాస్పిటల్ సిబ్బంది, మున్సిపల్ హెల్త్ అసిస్టెంట్ రేవతి శానిటేషన్ సిబ్బంది మరియు ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం24సెప్టెంబర్2025

# వార్షికతనిఖీలలోభాగంగా శాంతినగర్ పోలీసుస్టేషన్‌ను

తనిఖీ చేసిన జిల్లాఎస్పీ టి.శ్రీనివాస రావు.ప్రజా గొంతుక ప్రతినిధి ఎద్దుల దేవేందర్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా.పిర్యాదుదారులతోగౌరవం తో మేలుగుతూవారి సమస్యల పై తక్షణమే స్పందించాలని,జిల్లాఎస్పీ టి. శ్రీనివాస రావు పోలీస్ అధికారులకు, సిబ్బందికి సూచించారు.వార్షికతనిఖీలలోభాగంగాజిల్లాఎస్పీమంగళవారం శాంతి నగర్ పోలీసు స్టేషన్,నుసందర్శించిసిబ్బందియూనిఫామ్,టర్న్ ఔట్, స్టేషన్ రికార్డ్స్, పరిసరాలనుతనిఖీచేశారు.ఈ సందర్భంగా శాంతి నగర్ పోలీసుల గౌరవ వందనంస్వీకరించి,డీఎస్పీ,సిఐలతోకలిసిస్టేషన్ ఆవరణలోమొక్కనునాటారు.అనంతరంస్టేషన్ పరిసరాలశుభ్రత,సిబ్బందిబ్యారక్స్,స్టేషన్,రికార్డులమెంటేనేన్స్,నుఎస్పీపరిశీలించారు. సిబ్బంది కిట్ ఆర్టికల్స్ తనిఖీచేస్తూకిట్ఆర్టికల్స్,సద్వినియోగంచేసుకోవాలనిఎస్పిసూచించారు.పోలీస్ స్టేషన్ ఆవరణలోఉన్నస్వాధీనం చేసుకున్న/కేసులో ఉన్నవాహనాలవివరాలనుఅడిగితెలుసుకున్నారు. స్టేషన్ రికార్డులను తనిఖీచేస్తూప్రతికేసులో నాణ్యమైన దర్యాప్తును చేయాలని,ఆస్థిసంబంధితనేరాలకుసంబంధించిఅధికనేరాలుజరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పాట్స్ లు గా గుర్తించి, పగలు,రాత్రిబీట్,డ్యూటీలద్వారానిఘాకట్టుదిట్టం చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు. రిసీప్షన్ సిబ్బంది స్టేషన్ కువచ్చినప్రతిదరఖాస్తును ఆన్లైన్ లో నమోదు చేయాలని,ఫిర్యాదిదారులతోమర్యాదగామాట్లాడాలని ఎస్పీ అన్నారు. గ్రామపోలీసుఅధికారులుతమకుకేటాయించిన విలేజ్,పైపూర్తిఅవగాహనఉండాలని,గ్రామపెద్దలతోయువతతోసత్సంబంధాలనుకలిగిఉండాలనిఎస్పీఅన్నారు.స్టేషన్ పరిదిలో గల రౌడీ, సస్పెక్ట్ హిస్టరీ షీటర్లను చెక్ చేస్తూ ఆన్లైన్ రికార్డు లోనమోదుచేయాలన్నారు.అనుమానితవ్యక్తులను పాపిలోన్ డివైస్ ను వినియోగించి,వేలిముద్రాలను చెక్ చేస్తూపాత నేరస్తులనుగుర్తించాలని అన్నారు.నేరాలఅదుపులో,జరిగిననేరాలను ఛేదించడంలోఉపయోగపడేసిసికెమెరాలప్రాధాన్యతనుప్రజలకువివరిస్తూ ప్రజలేస్వచ్ఛందంగా సిసికెమెరాలనుఏర్పాటు చేసుకునే విధంగా అవగాహనకల్పించాలని ఎస్పీ అన్నారు. స్టేషన్ రికార్డులైన పార్ట్ 1 - 5 పెండింగ్ లేకుండా చూడాలని,సిబ్బందికి వర్టికల్,వారీగావిధులను కేటాయించాలని ఎస్.హెచ్.ఓకుసూచించడం జరిగింది.రోడ్డు ప్రమాదాల నివారణకు, సైబర్ నేరాలనివారణకు వివిధస్కూల్స్,కళాశాలలు,పనిప్రదేశాలలోకమ్యూనిటీ పోలిసింగ్ ద్వారాఅవగాహనకల్పించాలనిఎస్పీఅన్నారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగాప్రతిరోజువాహానాల తనిఖీనిర్వహిస్తూ, ట్రాఫిక్ నియమాలు పాటించనివాహణదారులపైచర్యలుతీసుకోవాలని,అనుమానితవాహనాలను అదుపులోకి తీసుకోవాలని అన్నారు. బ్లూ కోల్ట్స్ సిబ్బంది ప్రతి పాయింట్,నుతనిఖీచేయాలని,డయల్ -100 కాల్స్ కు త్వరితగతిన స్పందించాలని జిల్లా ఎస్పీ సూచించారు. మారుతున్నసమాజానికిఅనుగుణంగాతెలంగాణ రాష్ట్ర పోలీసుశాఖ అందుబాటులోకితీసుకువచ్చినసీసీటీఎన్ఎస్ 2.0,పిటిషన్,మేనేజ్మెంట్సిస్టమ్,టీఎస్-కాప్,హెచ్ఆర్ఎంఎస్, ఈ-సాక్ష్య,టెక్ డాటం, ఐరాడ్,దర్పణ్,సీఈఐఆర్, సైబర్ క్రైమ్ నేరాల నియంత్రణ, సీడీఆర్, సిఇఐఆర్,పోర్టల్,పోర్టబుల్,ఫింగర్,ప్రింట్,డివైస్,బాడీ ఓన్ కెమెరాల వంటిసాఫ్ట్వేర్,అప్లికేషన్లు నేరాల అదుపునకు, జరిగిననేరాలనుఛేదించడానికి ఉపయోగకరంగా ఉన్నాయని,అన్నిఅప్లికేషన్లపై పూర్తి స్థాయిలో పట్టు సాధించి,నేరాల నియంత్రణలో కీలకంగా వ్యవహించాలనిసిబ్బందికిజిల్లాఎస్పీసూచించడంజరిగింది. ఇప్పుడు



నేర్చుకున్నపనిమీసర్వీస్,మొత్తంఉపయోగపడుతుందన్నారు.అనంతరంసిబ్బందితోమాట్లాడుతూవిధినిర్వాహణలోఅంకితభావంతోపనిచేయాలనిఎవరికీకేటాయించినవిధులనువారు సక్రమంగానిర్వర్తించినప్పుడే పోలీసు శాఖకు మంచి పేరు వస్తుందని ఎస్పి అన్నారు.డ్యూటీ పరంగాలేదావ్యకిగతంగా ఎలాంటి సమస్య ఉన్న నేరుగా నా దృష్టికి తీసుకు రావాలని ఎస్పీ అన్నారు. ఒకే చోట పని చేస్తున్నప్పుడు ఫ్రెండ్స్ లాగాకలిసిమెలసిఉండాలని,పాజిటివ్ఆలోచనలతో పని చెయ్యాలని అన్నారు. ప్రజలుపోలీస్ యూనిఫామ్ కు ఎంతో గౌరవంఇస్తారోఅంతేగౌరవంతోబాధ్యతగావిధులునిర్వహించాలనిఎస్పీ అన్నారు.విధులను,పర్సనల్ లైఫ్ ను బాలన్స్ చేసుకొనిముందుకెళ్లాలని సూచించారు.పోలీస్ స్టేషన్,రికార్డులమెయింటనెన్స్, సిబ్బంది పని తీరు పై సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలోడి.ఎస్పీ మొగిలయ్య,శాంతినగర్ సీఐ టాటా బాబు,ఎస్సై నాగశేఖర్,రెడ్డితదితరులు ఉన్నారు.

# గాగిళ్ళాపుర్ అంగన్ వాడి కేంద్రంలో పోషణ మాసోత్సవాలు.

(ప్రజా గొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) సెప్టెంబర్:23:: మద్దూరు న్యూస్::మండలంలోని గాగిల్లాపుర్ గ్రామంలో, అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసోత్సవాలు మంగళవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ఐ.సి.డి.ఎస్ సూపర్ వైజర్ పుష్పలత పాల్గొన్నారు. బాగంగా పిల్లల యొక్క తల్లిదండ్రులను మరియు గ్రామస్తులను భాగస్వాములుగా చేసి పోషకాహారం గురించి వారు తెలియజేస్తూ, గర్భిణులు బాలింతలు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటి పెరడులో ఆకుకూరలు, కూరగాయలు, పండ్ల మొక్కల వంటి మొక్కలను పెంచాలని వారు సూచించారు. పోషకాహార పదార్థాలపై అవగాహన కల్పించి, తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా అందరికీ తెలియజేయడం జరిగినది. బాలింతలు, పిల్లల ఎదుగుదల కోసం ప్రభుత్వం కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తోందని, అయినప్పటికీ క్షేత్రస్థాయిలో రక్తహీనత, బరువు లోపాలు బయట పడుతూనే ఉన్నాయని,వీటికి చెక్‌పెట్టి, పోషకాహారంపై అవగాహన కల్పించేందుకు మహిళా, శిశు సంక్షేమ శాఖ సెప్టెంబరు నెలను పోషణ మాసోత్సవంగా నిర్వహిస్తోందని తెలిపారు. అనంతరం పోషణ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సి.ఆర్.పి భార్గవి, అంగన్వాడి ఉపాధ్యాయినిలు జి అరుణాజ్యోతి, ఇ చంద్రకళ, మరియు అంగన్వాడి సిబ్బంది సిహెచ్ రాధిక. మరియు పిల్లల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.









# అంబరాన్ని అంటేలా బతుకమ్మ సంబరాలు అడ్లూరి కాంత కుమారి

జగిత్యాల జిల్లా సెప్టెంబర్ 23 ప్రజా గొంతుక న్యూస్ ధర్మపురి నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నందు బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సతీమణి శ్రీమతి కాంత కుమారి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు నిర్వహించగా ధర్మపురి నియోజకవర్గంలోని ఆడపడుచులు బతుకమ్మ ఆటపాటల్లో ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కాంత కుమారి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ యొక్క విశిష్టతను తెలియజేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ ముఖ్యంగా ధర్మపురి నియోజకవర్గ ప్రజలందరికీ బతుకమ్మ దసరా శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ పండుగను ప్రజలంతా ఆనందోత్సహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# సీనియర్ సిటిజన్స్ డే కేర్ సెంటర్ ను మరింత అభివృద్ధి చేద్దాము

వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి రావూస్ ఖాన్ ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల కేంద్రం లోని సీనియర్ సిటిజన్స్ డే కేర్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ పర్యవేక్షణ, సహకారం తో మరింత అభివృద్ధి చేద్దామని జిల్లా మహిళా,పిల్లల,వికలాంగుల , వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి రావూస్ ఖాన్ పేర్కొన్నారు పేర్కొన్నారుజిల్లా కేంద్రం లోని కాలేజి రోడ్డు లోగల సీనియర్ సిటిజన్స్ డే కేర్ సెంటర్ ను సందర్శించారు .ఈ డే కేర్ సెంటర్ లో ఉన్న సదుపాయాలను, లేని సదుపాయాలను , కావలసిన సౌకర్యాల కోసం పరిశీలన చేశారు సీనియర్ సిటిజన్స్ డే కేర్ సెంటర్ కార్య వర్గం ఆయనకు స్వగతం పలికారు . అక్కడి పరిస్తితులను , కావలసిన సౌకర్యాలు, సదుపాయాలను సంక్షేమ శాఖ అధికారి కి వివరించారు .ఈ సీనియర్ సిటిజన్స్ డే కేర్ సెంటర్ ను గత 8 సంవత్సరాల క్రితం నుంఛి నిర్వహించుకోవడం జరుగుతుంది .ఇటీవల మన రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తర్వుల ప్రకారం డే కేర్ సెంటర్ లో దాదాపు అన్ని వసతులు ఉన్నాయి, కానీ మరికొన్ని వసతులను ఏర్పాటు చేయాలని మా విన్నపము . బిల్డింగ్ లోపలి భాగం లోని ఫ్లోరింగ్ టైల్స్,పక్కటైల్స్ రిపేరు చేయాలి , కిటికీలు, తలుపులు మార్చాలి , అటాచ్డ్ బాత్రూం స్థానంలో వంటగదిని నిర్మించాలి , బిల్డింగ్ వెనుక ఉన్న గోతులను మట్టి పోసి లెవెలింగ్ చేయాలి . షెడ్ నిర్మించి అందులో మినీ జిమ్ పరికరాలను ఏర్పాటు చేయాలి, ప్రస్తుతం ఉన్న జిమ్ పరికరాలను రిపేరు చేయాలి , ఆఫీస్ చుట్టూ ప్రహరీ గోడను నిర్మించాలి , మున్సిపాల్టీ కి సంబంధించిన నాలాలు నిర్మించాలి .దాదాపు 40 సంవత్సరాల క్రితం నిర్మించిన భవనం కాబట్టి రూఫ్ టాప్ ఫ్లోరింగ్ చేయాలి , పాత ఓవర్ హెడ్ ట్యాంక్ ను తీసివేసి కొత్తగా సింటెక్స్ ట్యాంక్ లను ఏర్పాటు చేయాలని కోరాము . ఆఫీస్ మేన్ గేట్ నుంఛి వరండా వరకు షెడ్ ను నిర్మింఛి ఫ్లోరింగ్ టైల్స్ వేయాలని, ఆఫీస్ ఆవరణలో ఉన్న దానికి అదనంగా పచ్చదనంతో పూలచెట్లు మూలికలకు సంబంధించిన చెట్లు పెట్టాలని కోరడం జరిగింది వీటిని కలెక్టర్ గారి దృష్టికి తెసుకు వెళ్లి తనవంతు సహకారం అందించనున్నట్లు సంక్షేమ శాఖ అధికారి హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ డే కేర్ సెంటర్ కార్య వర్గం అధ్యక్ష, కార్యదర్శులు ఎన్.వెంకటేశ్వర్లు, ఈ.మహేందర్ రాజు , గౌరవ సలహాదారు రాళ్లబండి రాజన్న, పోచయ్య .రాజిరెడ్డి ,హనుమంత రావు, కే.ఎం.ఎస్ రెడ్డి,పాపారావు ,దేవిదాసు రాజి రెడ్డి, ప్రభాకర్, సింగ రాజయ్య, మల్లేశం, నరేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు .







# శ్రీవాసవికన్యకాపరమేశ్వరిమాతాను


వేదమాతగాయత్రిదేవిగాఘనంగాఅలంకరణ.ఆర్యవైశ్యసంఘంసభ్యులు.
ప్రజా గొంతుక ప్రతినిధి ఎద్దుల దేవేందర్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా.

జోగులాంబగద్వాలజిల్లావడ్డేపల్లిమండలకేంద్రమైనశాంతినగర్,లోనిశ్రీవాసవికన్యకాపరమేశ్వరిదేవాలయంలోసంఘంఅధ్యక్షులు,రావూరిసురేష్,కుమార్,శెట్టిఆధ్వర్యంలోఆర్యవైశ్యమహిళ సోదరీమణులుదేవీశరన్నవరాత్రుల్లోభాగంగా(రెండవ)రోజుఅమ్మవారిని వేద మాత గాయత్రి దేవిగాఘనంగాఅలంకరించడంజరిగింది.ప్రాతఃకాలంనుండే,పూజారి వినయ్ కౌశల్ శర్మ చేతులమీదుగా, అమ్మ వారికిఅభిషేకాలు,కుంకుమార్చనలు,హెూమాలు జరిపించారు.అలాగేసాయంత్రంసమయంలోఆర్యవైశ్యసోదరీమణులందరూకూడా,బతుకమ్మఉత్సవాలుఅంగరంగవైభవంగా,నిర్వహించడం జరిగింది. పూజానంతరంపూజారికౌశల్,శర్మచేతులమీదుగా మహా మంగళహారతి ఇచ్చిభక్తులకుతీర్థ,ప్రసాద వితరణలు చేశారు.ఈ కార్యక్రమంలోఆర్యవైశ్యసోదరీమణులుతదితరులుపెద్దఎత్తునపాల్గొన్నారు.

# ఆదివాసుల హక్కుల కోసం జరిగే కార్యక్రమాలను జయప్రదం చేయండి

ఆదివాసి సేన రాష్ట్ర సహాయ కార్యదర్శి ఊకె రవిప్రజా గొంతుక సెప్టెంబర్ 23 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి ఈ నెల 24 తేదీన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ఆదివాసుల ధర్నా కార్యక్రమం నిర్వహించటం జరుగుతున్నది కనుక ప్రతి ఒక్క ఆదివాసి జాతి తన అస్థిత్వం కోసం హాజరుకావాలని,అలాగే ఈ నెల 28 వ తేదీన భద్రాచలంలో జరుగు భారీ బహిరంగ సభను కూడా జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.సంఘ భేదాభిప్రాయాలు లేకుండా పచ్చ జెండా ఉంటే ఆదివాసీలు అని స్వచ్ఛందంగా హాజరుకావాలని ఎటువంటి తారతమ్యాలు లేకుండా ఉద్యమంలో పాల్గొనాలని వారు విన్నవించారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం ముసలమడుగు గ్రామంలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆదివాసి సేన రాష్ట్ర సహాయ కార్యదర్శి ఊకే రవి పాల్గొని మాట్లాడారు.జాతి అస్తిత్వానికి సంబంధించిన విషయాలలో ఎవరైనా నాయకత్వం తప్పుడు విధానాలలో వెళ్తుంటే తాటతీయాలని స్టేజ్ మీద బ్యానర్ ఆదివాసి సంఘాల జాక్ తప్ప వేరే ఇతర ఏవైనా ఉంటే తాటతీయాలని,డిమాండ్లు కూడా అన్ని రకాల సమస్యలు పరిష్కార వేదికగా ఉపయోగపడే విధంగా ఉండాలని,లంబాడీల తొలగింపు,ఏజెన్సీ చట్టాల అమలు,ఏజెన్సీ ప్రాంతాన్ని ఎత్తివేయాలని వేసిన 16 కేసులు,ఆదివాసీలకు అనుకూలంగా వచ్చిన కేసు ఉత్తర్వుల అనుసరించి భూముల పంపకాల,పోడు భూముల పట్టాలు,సర్పంచ్ ఎంపీటీసీ జడ్పీటీసీలు వేరొక వర్గాలకు కేటాయించడం,ఏజెన్సీ ప్రాంత పోస్టులను గిరిజనేతరలకు కేటాయించడం,తదితర సంబంధించినటువంటి అంశాలను షెడ్యూల్ ఏరియా ప్రొటెక్ట్ చేసే విధంగా పరిగణలోకి తీసుకునే విధంగా ఉండాలని.నేను పెద్ద లీడర్ నీ మాజీ ఎమ్మెల్యే ను,పెద్ద లాయర్ని,ఇది అది అని బిల్డప్పులు కొడితే,హైజాగ్ చేయాలని చూస్తే ఊరుకోమని తక్షణమే చట్టపరమైన చర్యలకు పూనుకుంటామని,వారు అన్నారు.కనుక ప్రతి ఒక్కరు 24 వ తేదీన కొత్తగూడెం నందు అలాగే 28వ తేదీన భద్రాచలం నందు తప్పకుండా హాజరు అవ్వాలని కోరారు.కోర్టు కేసుల పేరుతోటి పెద్ద ఎత్తున డబ్బులు వసూలు దందా చేస్తున్నారని ఎవరికి కూడా డబ్బులు ఇవ్వవద్దని,ఇది ఒక వ్యాపారం లాగా చేస్తున్నారని,ఇందులో ఒకరు మాత్రమే కేసులు పెట్టలేదని చాలా పదుల మంది ఇందులో కేసులు పెట్టి ఉన్నాయని,కొంతమంది అయితే ఏకంగా పేరు కోసం కేసులు పెడుతున్నారని కనుక ఎవరికి కూడా డబ్బులు ఇవ్వవద్దని సుప్రీంకోర్టు కేసు విషయంలో వెబ్సైట్లోకి వెళ్లి సెర్చ్ చేసి లోటుపాట్ల యొక్క సమాచారాన్ని సేకరించి చూడాలని విన్నవించారు.కొంతమంది ఆదివారం ఉద్యమాలు చేసే ఉద్యోగస్తులు మేధావులతో జాగ్రత్తగా ఉండాలని సంఘాలను ఏకం కానివ్వకుండా వర్గాలుగా విభజించాలని చూస్తున్నారని వీటిని ఆదివాసి సమాజం గ్రహించాలని ఏవైనా మనస్పర్ధలు ఉంటే పక్కనపెట్టి ఉద్యోగస్తులు ఆదివాసి అస్తిత్వం కోసం కలవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కారం రమేష్,కోరాస నరేష్ ఆదివాసి రైతు సేన జిల్లా నాయకులు కురసం వెంకన్న, జిల్లా నాయకులు సోడే శ్రీను ములకలపల్లి.సొందెం సుమన్ బాబు అశ్వరావుపేట,వగేల వెంకటేష్,కాకా సురేష్ పాల్వంచ,కురసం నాగేష్,రామకృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.







# సంచార జాతులు మాదరి కురువలు

అధికారులు కుల మార్పిడి చేస్తున్నారుమహమ్మదాబాద్ సెప్టెంబర్ 23 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా మహమ్మాదాబాద్ మండలం మంగళవారం నాడు బీసీ విద్యార్థి సంఘం నాయకులు మహమ్మాదాబాద్ ఎం ఆర్ ఓ విద్యాసాగర్ రెడ్డి కీ వినతిపత్రం. జీవో కాపీలు అందజేశారు అనంతరం మహబూబ్ నగర్ జిల్లా విద్యార్థి సంఘం అధ్యక్షులు దోమ వెంకటేష్ మాట్లాడుతూ మండలం లో కులమార్పిడిలు జరుగుతున్నాయి బీసీ జాబితా లో లేని కురువ. కులాన్ని కురుబ గా. కులమార్పిడి చెసి బీసీ విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారు ఒకవైపు వారికీ ఎస్ సి జాబితా నెం 30 లో ఉండగా బలంతా కుల మార్పిడి చేస్తూ బీసీ ల్లో కలుపుతున్నారు ఇది ఎక్కడి రాజ్యాంగం అని అన్నారు. ఇది ఇలాగే కొనసాగితే బీసీ విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమలు చెప్పడతం అని అన్నారు. మహమ్మదాబాద్ మండల బీజేపీ అధ్యక్షులు మూస నర్సింలు మాట్లాడుతూ ఎవర్ని అంటే వాళ్ళని బీసీ జాబితాలో చేర్చడానికి బీసీలు ఏమన్నా దర్మసాత్రం నడుపుతున్నారా అని అన్నారు. ఇప్పటికే విద్య. ఉపాధి అవకాశాలు చాలా కోల్పోయాం. మేము ఎంతో. మాకు అంతా.. ఇతరులు వద్దు అని అన్నారు. ఈ కార్యక్రమంలో. మహబూబ్ నగర్ జిల్లా విద్యార్థి సంఘం అధ్యక్షులు దోమ వెంకటేష్. మాజీ సర్పంచ్. బోయిని కిష్టయ్య. బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మున నర్సింలు. గుల్ల శ్రీనివాస్. దస్తాయ్య ముదిరాజ్. బీసీ సంఘం మండల అధ్యక్షులు వేణు గౌడ్. యాదగిరి. గోపాల్. సత్యం. ఆంజనేయులు. మరియూ వివిధ బీసీ కుల సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు




# పండగపూట పస్తులేనా

ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 23 /కొత్తగూడెం: తమకు ఐదు నెలలుగా రావాల్సిన జీతాలు, కోడిగుడ్ల బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ మధ్యాహ్న భోజన పథకం కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు జి. పద్మ, కార్యదర్శి ఎస్. హెచ్. సుల్తానా మాట్లాడుతూ... పండగ పూట కూడా జీతాలు ఇవ్వకుండా ప్రభుత్వం తమను పస్తులు ఉంచుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదు నెలలుగా జీతాలు రాకపోతే పండుగ ఎలా జరుపుకుంటామని ప్రశ్నించారు. కార్మికులు అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి పిల్లలకు భోజనం వండుతుంటే ప్రభుత్వం మాత్రం బిల్లులను సకాలంలో చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి ఏ సభకు వెళ్లినా మధ్యాహ్న భోజన పథకం గురించి గొప్పలు చెప్పుకుంటున్నారని, కానీ నిజానికి ఐదు నెలలుగా వేతనాలు రాకపోయినా కార్మికులు ఆ ఊరి పిల్లలను తమ పిల్లలుగా భావించి భోజనం పెడుతున్నారని వారు అన్నారు. ఇది కేవలం కార్మికుల కృషి వల్లే సాధ్యమవుతుందని చెప్పారు. పేద పిల్లలపై నిజంగా ప్రేమ ఉంటే, వెంటనే గౌరవ వేతనం రూ.10,000 చెల్లించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ వేతనాలు, బిల్లులను వెంటనే చెల్లించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. అనంతరం డీఈఓ, సూపరింటెండెంట్లకు వినతి పత్రం సమర్పించారు. దీనిపై స్పందించిన అధికారులు ఈ నెల చివరికల్లా బిల్లులు, జీతాలు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కె. బ్రహ్మచారి, సహాయ కార్యదర్శి కె. సత్య, ఇతర సభ్యులు వెంకటనర్సమ్మ, రాణి, ఈస్వారమ్మ, నాగలక్ష్మి, స్వరూప, క్రాంతి, మంగి కుమారి తదితరులు పాల్గొన్నారు.

# పసుపుల ఈదన్న మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన





ప్రజా గొంతుక న్యూస్, చిన్నంబావి సెప్టెంబర్ 24 చిన్నంబావి మండలం కేంద్రంలో మాజీ సర్పంచ్ పసుపుల రంజిత్ కుమార్ తండ్రి పసుపుల ఈదన్న క్యాన్సర్ వ్యాధి తో బాధపడుతూ హైదరాబాద్ హాస్పటల్లో చికిత్స పొందుతూ మరణించారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెబ్బేటి రామచంద్రారెడ్డి, జంగ బీచ్పల్లి యాదవ్, ఇటిక్యాల కృష్ణ ప్రసాద్ యాదవ్, పెబ్బేటి తేజరెడ్డి, వడ్డేమాన్ బిచ్చన్న మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్నంబావి మండల కేంద్రంలో వారి ఇంటి దగ్గర ఉంచిన ఈదన్న మృతదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ మాజీ సర్పంచ్ రంజిత్ కుమార్ ని వారి కుటుంబ సబ్యులను ఓదార్చి మనోధైర్యం చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెబ్బేటి రామచంద్రారెడ్డి, ఈటిక్యాల కృష్ణప్రసాద్ యాదవ్, జంగ బిచుపల్లి యాదవ్, పెబ్బేటి తేజారెడ్డి, మహాదేవ్ గౌడ్, వడ్డెమాన్ బిచ్చన్న, రాజకుమార్ నాయుడు, జ్యోతిగౌడ్, కంది మద్దిలేటి, ఉమేష్ నాయుడు, తగరం కల్లుశ్రీను, వడ్డెమాన్ విష్ణువర్మ, డి ఎన్ కృష్ణ, మందడి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు నివాళులర్పించారు.



# రిటర్నింగ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన కార్పొరేటర్.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యువ కిషోర్ రామచంద్రపురం సెప్టెంబర్ 23, ఈరోజు రామచంద్రపురం డివిజన్ ఓల్డ్ రామచంద్రపురం రాయసముద్రం చెరువు వద్ద నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ నాగులమ్మ తల్లి దేవాలయం వద్ద మట్టి కుంగి పోతుంది అని స్థానికులు వినత మేరకు జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పర్యటించి సుమారు 16.00 లక్షలతో రిటైనింగ్ వాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి ఈరోజు స్థానిక నాయకులతో కలిసి మరియు ఆలయ కమిటీ సభ్యులతో కలిసి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించిన రామచంద్రపురం డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ .వారితో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ ఏఈ దివ్య, స్థానిక నాయకులు చిగురు శ్రీను, కిరణ్ గౌడ్, అప్పల భాస్కర్, నవీన్ గౌడ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ కావలి నగేష్, మాజీ ఎఎంసి డైరెక్టర్ ఐలాపూర్ ఐలేష్, గారెళ్ల శ్రీశైలం, సిఎం మల్లేష్, రవి గౌడ్, సంతోష్, బైకన్ నవీన్ యాదవ్, కుమ్మరి రాజు, బికె శ్రీనివాస్, ఎర్ర హన్మంతు, నాగరాజు గౌడ్, కిట్టు, కుమ్మరి సత్యనారాయణ తదితరులు.



# వెల్ఫేర్ బోర్డు పెండింగ్ నిధులు విడుదల చేయాలి

వెల్ఫేర్ బోర్డు ప్రైవేట్ కు అప్పజెప్పె కుట్ర మానుకోవాలిసిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు డిమాండ్ప్రజా గొంతుక సెప్టెంబర్ 23 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి ములకలపల్లి:వేల్ఫర్ బోర్డు స్కీములు ప్రైవేట్ సంస్థలకు అప్పచెప్పే కుట్ర ప్రభుత్వం వెంటనే మానుకోవాలని సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని సిఐటియు ఆధ్వర్యంలో బిల్డింగ్ వర్కర్స్ పని ప్రాంతాలలో ప్లకార్డులతో నిరసన కార్యక్రమాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. భవన నిర్మాణ కార్మికుల వేల్ఫేర్ బోర్డు లో స్కీములకు నిధులు కేటాయించాల్సింది పోయి వెల్ఫేర్ బోర్డును ప్రవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పడం సరైనది కాదని హెచ్చరించారు. వెల్పర్ బోర్డు దుర్వినియోగంపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. వెల్పర్ బోర్డు అడ్వైజర్ కమిటీని వెంటనే నియమించాలని, 2009 నుంచి రెన్యువల్ కానీ కార్డులను యుద్ధ ప్రతిపాదికన రెన్యూవల్ చేయాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 12 సవరించి వెల్ఫేర్ బోర్డు ద్వారానే కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు. అక్రమంగా 346 కోట్లు రూపాయలను దారి మళ్లించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇచ్చిన 346 కోట్లను తిరిగి వేల్ఫేర్ బోర్డు కు జిమ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉడత రమణయ్య, గోపాల్, కమల, లక్ష్మీ నారాయణ, మిడియం శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



# డైరెక్టర్ల చొరవతో రైతులకు యూరియా సరఫరా..

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు.. గత నెల రోజుల నుండి యూరియా కోసం రైతుల కష్టాలు సహకార సంఘం డైరెక్టర్లతో యూరియా సరఫరా కావడంతో రైతులు కొంత ఉపశమనం పొందినట్లు అయింది మండలంలోని పాల్వాయి కస్టర్ పరిధిలో పాల్వాయి కాలపల్లి మునింకాని గూడెం చెందిన రైతులు ఇన్ని రోజులు యూరియా ఎక్కడ ఇస్తారో అర్థం కాక మల్లెపల్లి మండలానికి వెళ్తే గుర్రంపోడుకు వెళ్ళమని గుర్రంపోడుకు వెళ్తే మీ సహకార సంఘం మల్లె పెల్లి కావున యూరి అక్కడే అందిస్తారని వ్యవసాయ అధికారులు చెప్పడంతో పక్క మండలం గుడిపల్లి కి వెళ్లగా మీ ఆధార్ కార్డులు గుర్రంపూడు మండలానికి చెందిన కావున అక్కడే ఇస్తారని చెప్పడంతో రైతులు దిక్కుతో స్థితిలో ఇటు పంటలకు యూరియా వేసే టైం అయిపోతుందని ఆందోళన చెందుతున్న సమయంలో మల్లె పెల్లి సహకార సంఘానికి చెందిన డైరెక్టర్లు మారం అశోక్ రెడ్డి బైరెడ్డి పద్మా సత్యనారాయణల చొరవతో సంబంధిత అధికారులతో మాట్లాడి మూడు గ్రామాలకు కలిపి రైతులకు యూరియా సరఫరా చేయాలని అధికారులను గట్టిగా నిలదీయడంతో మంగళవారం పాల్వాయి రైతు వేదికకు 220 బస్తాల యూరియా సరఫరా చేయడంతో మూడు గ్రామాల రైతులు వచ్చినటువంటి యూరియాను అత్యవసరమైన రైతులకు మాత్రమే రైతులకు అందజేయడం జరిగిందని మిగతా రైతులకు కూడా దశలవారీగా యూరియా సరఫరా చేయడం జరుగుతుంది రైతులు ఎవరు కూడా అధైర్యపడవద్దని సకాలంలో అందరికీ యూరియా సరఫరా చేస్తామని డైరెక్టర్లు రైతులకు హామీ ఇచ్చినారు క్లస్టర్ గ్రామానికి యూరియా రావడంతో సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు

# రైతులు పంట వివరాలు నమోదు చేసుకోవాలి. "మండల వ్యవసాయ అధికారి బి,రామకృష్ణ."



(ప్రజాగొంతుక. రిపోర్టర్. బాలకృష్ణ) సెప్టెంబర్:23:: మద్దూరు న్యూస్::మండల వ్యాప్తంగా ఉన్న ప్రతీ ఒక్క రైతు పంటల వివరాలు తమ గ్రామాల్లో వ్యవసాయ విస్తరణ అధికారుల (ఏ.ఈ.ఓ)ను సంప్రదించి నమోదు చేసుకోవాలని, మద్దూరు మండల వ్యవసాయ అధికారి బూరెల రామకృష్ణ ఒక ప్రకటనలో తెలియజేశారు. పత్తి, మొక్కజొన్న, వరి తదితర పంటలు సాగులో ఉన్నాయని అన్నారు. రైతులు ఈ నెల 25వ తేది లోపు పత్తి, మరియు 30వ తేది లోపు మొక్కజొన్న, వాన కాలం పంటల సాగు వివరాలను సూచించిన ప్రకారం వెంటనే నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి సందేహాలు ఉన్న రైతు వేదికల్లో సంప్రదించాలని కోరారు.

# గాయత్రీ దేవి గా .. వనదుర్గమ్మ





ప్రజాగొంతుక (పాపన్నపేట, సెప్టెంబర్ 23)ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గాదేవి క్షేత్రంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండువగా కొనసాగుతున్నాయి. రెండో రోజు మంగళవారం వనదుర్గమ్మను ను గాయత్రీ దేవి (బ్రహ్మచారిణి) రూపంలో, గులాబీ రంగు చీర, వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించారు. సింగూరు ప్రాజెక్టు నుంచి దిగువకు నీటిని వదలడంతో వనదుర్గామాత ఆలయం జలదిగ్బంధంలో చిక్కుకున్న సంగతి తెలిసిందే. ఆలయం ముందున్న ఏడు పాయల్లో ఒకటైన నదీ పాయ ఉధృతంగా ప్రవహించడంతో మూలవిరాట్ అమ్మవారిని దర్శించుకునే భాగ్యం లేకుండా పోయింది. దీంతో రాజగోపురంలో ప్రతిష్టించిన ఉత్సవ విగ్రహం వద్ద పూజలు నిర్వహించి భక్తులు మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఆలయ ఆవరణలో ఉన్న గోకుల్ షెడ్ లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. వేకువ జాము నుంచే ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు కొనసాగిస్తూ భక్తులకు అమ్మవారి దర్శనం కల్పిస్తున్నారు.

# ఘనంగా బతుకమ్మ వేడుకలు




ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 23 /పాల్వంచ: ఐడిఓసి భవనంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి డాక్టర్ సుజాయలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో అదనపు డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ సైదులు, డాక్టర్ ఆర్.పి. చైతన్య పాల్గొన్నారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన వైద్య సిబ్బంది, అధికారులు ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. సాంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ, రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మల చుట్టూ తిరుగుతూ నృత్యాలు చేశారు. ఆరోగ్య సిబ్బంది అందరూ కలిసి ఈ కార్యక్రమాన్ని మరింత ఆకర్షణీయంగా మార్చారు. ఈ సందర్భంగా డాక్టర్ సుజాయలక్ష్మి మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతీక అని, ఇలాంటి వేడుకలు ఉద్యోగుల మధ్య ఐకమత్యాన్ని, ఉత్సాహాన్ని పెంచుతాయని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన డి.ఎం.హెచ్.ఓ కార్యాలయ సిబ్బందికి, ఇతర అధికారులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ పండుగ వాతావరణం కార్యాలయంలో సరికొత్త ఉత్సాహాన్ని నింపిందని ఆమె పేర్కొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు      చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం24 సెప్టెంబర్2025

# పోత్కపల్లిలో మురుగునీటి సమస్య తీవ్రతరం ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో...



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలంలోని పోత్కపల్లి గ్రామంలో మురుగునీటి సమస్య తీవ్రరూపం దాల్చింది. గ్రామ అభివృద్ధి పేరుతో సంవత్సరాల క్రితం నిర్మించిన మురుగు కాలువలు ఇప్పుడు పూర్తిగా మురిగినీటితో నిండిపోవడంతో పరిస్థితి దారుణంగా మారింది. గ్రామంలో వశిష్ట స్కూల్ సమీపంలో ఉన్న ఒక ఇంటి పక్కనే ఉన్న కాలువ పూర్తిగా మురిగినీటితో నిండిపోయి దుర్వాసన వెదజల్లుతుండటంతో అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ మురుగునీరు రహదారులపైకి ప్రవహిస్తూ గ్రామంలోనే కాకుండా స్కూల్ పిల్లల ఆరోగ్యానికి కూడా ముప్పుగా మారిందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మురుగునీటి కాలువలను శుభ్రం చేయడం, చెత్తను తొలగించడం వంటి పనులను ఇప్పటి వరకు ఎవరూ పట్టించుకోలేదని గ్రామస్థులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. దుర్వాసన కారణంగా చిన్నపిల్లల నుండి వృద్ధుల వరకు జ్వరం, దద్దుర్లు, చర్మరోగాలు, డెంగ్యూ, టైఫాయిడ్ వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని వైద్యులు కూడా హెచ్చరిస్తున్నారు. ప్రతిరోజూ ఈ దుర్వాసనలోనే జీవించాల్సి వస్తోంది. తాగునీటికి కూడా ముప్పు వాటిల్లే పరిస్థితి ఏర్పడింది. ఎన్నిసార్లు అధికారులను సంప్రదించినా ఏమీ జరగలేదు. పరిస్థితి మరింత దిగజారక ముందే వెంటనే చర్యలు తీసుకోవాలి అని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు.అదనంగా, గ్రామంలోని విద్యార్థులు స్కూల్‌కు వెళ్లేటప్పుడు ఈ మురుగునీటితో నిండిన రహదారులపై నడవాల్సి వస్తుందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పిల్లల భవిష్యత్తు కూడా ప్రమాదంలో పడుతోందని చెబుతున్నారు.పోత్కపల్లి ప్రజలు జిల్లా అధికారులను తక్షణమే స్పందించి మురుగునీటిని తొలగించి, శుభ్రపరిచే చర్యలు చేపట్టి, శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యం, గ్రామ పరిశుభ్రత దృష్ట్యా అధికారులు నిర్లక్ష్యం వహిస్తే తీవ్ర నిరసనలు చేపడతామని హెచ్చరిస్తున్నారు.



## జీఎస్టీ తగ్గింపుతో పేద, మధ్యతరగతికి

# ఊరట మోడీ సంస్కరణలపై జీలకుంటలో ఆనందోత్సవాలు

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలం జీలకుంట గ్రామంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జీఎస్టీ రేట్ల తగ్గింపునకు తీసుకున్న కీలక నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ మోడీ చిత్ర పటనికి పాలాభిషేకం నిర్వహించారు. న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగిన జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో పాల ఉత్పత్తుల నుండి ఆటోమొబైల్స్ వరకు పన్ను రేట్లలో మార్పులు చేయాలని నిర్ణయించారు. ముఖ్యంగా రోజువారీ వినియోగ వస్తువులపై పన్ను తగ్గింపునకు దారితీసే సంస్కరణలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి మోడీ ప్రకటించిన ఈ నిర్ణయం దీపావళికి దేశ ప్రజలకు ఒక గొప్ప బహుమతిగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఆహార పదార్థాలపై ఏకరీతి 5% పన్ను విధించే అవకాశముందని, ఇప్పటివరకు వేర్వేరు రేట్లతో అమలు చేస్తోన్న పన్నులు తగ్గనున్నాయని సమాచారం. అలాగే ఫ్రిజ్‌లు, టీవీలు, ఎయిర్ కండిషనర్లు వంటి గృహోపకరణాలపై కూడా జీఎస్టీ తగ్గించే అవకాశం ఉందని తెలిపారు. ఈ సంస్కరణలు పేద మరియు మధ్యతరగతి ప్రజలకు న్యాయం జరుగుతుందన్న నమ్మకం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎరవెల్లి అనిల్ రావు, వంగాల భాస్కర్ రెడ్డి, చర్లపల్లి రాజు గౌడ్, భూషణవేణి సత్యనారాయణ, అగ్గి శ్రీనివాస్, లక్ష్మి రెడ్డి, కారెంగుల నవీన్, మహేష్, వంశీ, శివ, అనిల్, ఓదెలు, లింగ రెడ్డి, డి. అఖిల్, అశోక్, రాజు తదితరులు పాల్గొని ఆనందాన్ని వ్యక్తం చేశారు.



## ఆయుర్వేదం ఆరోగ్యానికి మేలు చేస్తుంది:: జిల్లా వైద్య

# ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి ఇరుకుల్ల వీరేశం ఆయుర్వేదం ఆరోగ్యానికి మేలు చేస్తుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ అన్నారు.మంగళవారం ఆయుర్వేద దినోత్సవం అని పురస్కరించుకొని ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎం.బి గార్డెన్, లో ఏర్పాటుచేసిన ఉచిత మెగా ఆయుర్వేద వైద్య శిబిరంలో లిజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ, ఆయుష్ జిల్లా ఇంచార్జి డాక్టర్ జి.ఎన్. అరుణ్ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ మాట్లాడుతూ, ఆయుర్వేద మెగా వైద్య శిబిరం ద్వారా దాదాపు 470 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా ఆయుర్వేద మందులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. వైద్య శిబిరం నందు కీళ్ల నొప్పులు దగ్గు జలుబు మలబద్ధకం ఆసిడిటీ, బిపి కిడ్నీ లో రాళ్లు వాత రోగులు జ్వరాలు ఆస్తమా దీర్ఘకాలిక వ్యాధులను చూడడం జరిగిందని అన్నారు. ఆయుర్వేద ప్రాముఖ్యత ,వివిధ రకాల మొక్కలు మూలికల గురించి వివరిస్తూ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని, శరీరం పైన ఎలాంటి దుష్ప్రభావం చూపదని, ఆయుర్వేదం వైద్యాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆయుష్ ప్రోగ్రాం మేనేజర్ ఎస్ విద్యాసాగర్, వైద్యులు మహేష్, అమర్నాథ్, ప్రభాకర్,దివ్య, నిహారిక,మారుతి , శిరీష ఫార్మాసిస్టు లు ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 6 లోపు మైనార్టీ కుటుంబాలకు ఆర్థిక భరోసా

# దరఖాస్తులు సమర్పించాలి...

# . జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం అక్టోబర్ 6 లోపు మైనార్టీ కుటుంబాలకు ఆర్థిక భరోసా దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.పేద మైనారిటీ కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడం కొరకు ఇందిరమ్మ మైనారిటీ మహిళ యోజన, రేవంతన్న కా సహారా అనే పథకాలను ప్రభుత్వం ప్రారంభించింది. ఇందిరమ్మ మైనారిటీ మహిళా యువజన పథకం కింద పేద మైనారిటీ (ముస్లిం, సిక్, బుద్ధిష్టు, జైన్స్, పార్సి) లకు 50 వేల రూపాయలు, రేవంతన్న కా సహారా యోజన పథకం కింద ఫకీర్ , దూదెకులు, పేద ముస్లిం అభివృద్ధికై మోపెడ్ లు, బైకులు, ఈ-బైక్ లో కొరకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించనున్నారని తెలిపారు. జిల్లాలోని అర్హులైన మైనారిటీ అభ్యర్థులు %ష్ట్రజూం:ౕ/స్త్రశీఎఎం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ% ద్వారా అక్టోబర్ 6 లోపు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తుదారుడి ఆధార్ కార్డు, రేషన్ కార్డు చిరునామా రుజువుగా తప్పనిసరిగా జత పరచాలని అన్నారు. దరఖాస్తుదారుడి వయో పరిమితి 21 నుంచి 55 సంవత్సరాల మధ్య ఉండాలని, ఒక సంవత్సరంలో ఒకరికి మాత్రమే ఆర్థిక సహాయం ఇవ్వబడుతుందని, గత 5 సంవత్సరాల నుంచి టి.జి.ఎం.ఎఫ్.సి నుంచి ఆర్థిక సహాయం తీసుకున్నవారు అర్హులు కాదని అన్నారు.ఇందిరమ్మ మైనారిటీ మహిళా యువజన పథకం కింద దరఖాస్తు చేసుకునే మహిళ అభ్యర్థులు తప్పనిసరిగా 5వ తరగతి ఉత్తీర్ణత ఆ పై చదివి ఉన్నవారు అర్హులని, జిల్లాలోని అర్హులైన మైనారిటీ అభ్యర్థులు గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# రాజుయాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పెద్ద కొండూరు వాస్తవులుగుండబోయిన రాజు యాదవ్ 46వ పుట్టినరోజు సందర్భంగా చౌటుప్పల్ మండల కేంద్రంలో కేక్ కటింగ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బచ్చనగోని కిరణ్ కుమార్ యాదవ్,దోమల మహేందర్ యాదవ్, దంటిక శరత్ యాదవ్, దంటికి సాయిరాం యాదవ్,కడారి యశ్వంత్ యాదవ్,చిలకము మధు యాదవ్.దోసపాటి అశోక్. కొండ ప్రభాకర్. పాల్గొన్నారు




## జమ్మికుంటసుల్తానాబాద్ రహదారి నరకయాత్ర

# వర్షాల్లో చెరువులే మారిందట.!

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలం పోత్కపల్లి గ్రామ పరిధిలోని జమ్మికుంట, సుల్తానాబాద్ ప్రధాన రహదారి పరిస్థితి దయనీయంగా మారి ప్రజల నిత్యజీవితంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. చినుకు పడినా గుంటలతో నిండిపోయే ఈ రహదారి, వర్షం కురిసినప్పుడల్లా చెరువులా మారిపోతోంది. చిన్న పుట్లు, గుంటలు పెద్ద మడుగులుగా మారి వాహనదారులకు నరకయాతన అనిపించే పరిస్థితి నెలకొంది. వర్షపు నీరు నిలిచిపోవడంతో రహదారి స్పష్టంగా కనబడక బైకులు జారిపడటం, ఆటోలు, కార్లు ఇరుక్కుపోవడం, బస్సులు సైతం సాఫీగా ప్రయాణించలేకపోవడం వంటి సమస్యలు ప్రతిరోజూ చోటుచేసుకుంటున్నాయి.ప్రజలు పలుమార్లు స్థానిక ప్రజాప్రతినిధులకు, సంబంధిత అధికారులకు విన్నవించినా ఇప్పటివరకు ఎటువంటి శ్రద్ధ కనబరచలేదు. రాత్రి వేళల్లో స్ట్రీట్ లైట్లు వెలిగినా, నీరు నిలిచిపోవడంతో ప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువగా ఉంది. ఇప్పటికే పలువురు వాహనదారులు గాయపడిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగులు, కార్మికులు ప్రతిరోజూ ఈ దారిలో ప్రయాణించాల్సి రావడం వల్ల తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు.జమ్మికుంట, సుల్తానాబాద్ రహదారి ఈ ప్రాంత ప్రజలకు జీవనాడి లాంటిది. గ్రామీణ ప్రజల రాకపోకలు, విద్యార్థుల విద్యాసంస్థలకు వెళ్లడం, వ్యవసాయ పంటల రవాణా మొత్తం ఈ రహదారిపైనే ఆధారపడి ఉంది. వర్షాకాలంలో ఈ రహదారి పరిస్థితి మరింత దయనీయమై, ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లే స్థితి ఏర్పడింది. అందువల్ల సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి రహదారి మరమ్మత్తులు, గుంటలు పూడ్చివేత, రోడ్డు బలపరిచే పనులు చేపట్టాలని గ్రామస్తులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. రహదారిని బాగు చేసి సౌకర్యవంతమైన రవాణా వసతి కల్పించడం ప్రభుత్వ అత్యవసర కర్తవ్యం అని వారు పేర్కొన్నారు. వర్షం పడితే నరకయాతనగా మారుతున్న ఈ రహదారి సమస్యను ఆలస్యం చేయకుండా సత్వరమే పరిష్కరించాలని గ్రామ ప్రజల కోరుతున్నారు.

# మోసం చేసిన వ్యక్తులు అరెస్టు

# పరారీలో మరో ఇద్దరు నిందితులు

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట (సెప్టెంబర్ 23) :హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రానికి చెందిన మామిడి సదాశివ సదానందం, శ్రీదేవిలు ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వకుండా మోసం చేసినందుకు అరెస్టు వారిని చేసినట్లు ఎస్సై పరమేశ్వర్ తెలిపారు వివరాల్లోకి వెళితే మండల కేంద్రానికి చెందిన మామిడి సదాశివ, సదానందం ,శ్రీదేవి అవసరాల నిమిత్తం వారి యొక్క ఇంటిని అమ్మడానికి నిర్ణయించగా మండల కేంద్రానికి చెందిన బాల్నే తిలక్ బాబు 41, 25,000కు ధరను నిర్ణయించుకోగా భయానగా 15 లక్షలు తిలక్ బాబు వారికి ఇవ్వగా మిగతా డబ్బులు రిజిస్ట్రేషన్ సమయంలో ఇచ్చే ఖరారుగా అగ్రిమెంట్ చేసుకున్నారు కానీ ఆ తర్వాత ఇల్లు రిజిస్ట్రేషన్ చేయకుండా ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వకపోవడంతో సదరు వ్యక్తి బాల్నే తిలక్ బాబు ఇటీవల అదే బాధతో గుండెపోటుతో మరణించారు అయినా కూడా వారి ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో డబ్బులు ఇవ్వకుండా రిజిస్ట్రేషన్ చేయించకుండా భయానగా ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వకపోవడంతో తిలక్ బాబు భార్య బాల్నే కవిత పోలీసులకు ఫిర్యాదు చేశారు ఎస్సై పరమేశ్వర్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి మూడు నెలల నుండి పరారీలో ఉన్న నిందితులు మామిడి శ్రీదేవి ఇటీవల ఇంటికి వచ్చిందని తెలియగా వారి ఇంటికి వెళ్లి శ్రీదేవిని అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరు పరిచినట్లు మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నట్లు ఎస్సై పరమేశ్వర్ తెలిపారు.



# బస్సు రద్దు కావడంతో ప్రయాణికులకు ఇబ్బందులు...

ప్రజా గొంతుక/బచ్చన్నపేట :వారం రోజులుగా జనగామ డిపోకు చెందిన బస్సు జనగామ నుండి బయలుదేరి వడ్లకొండ వయా కేసిరెడ్డిపల్లి మీదుగా పికెట్ వెళ్లే బస్సు రద్దు చేయడం జరిగింది. బస్సు రద్దు చేయడంతో పల్లెల నుండి సికింద్రాబాద్ వరకు వెళ్లే ప్రయాణికులు చాలా ఇబ్బందులకు గురయ్యారు.బస్సు రద్దు చేయడంతో కేసిరెడ్డిపల్లి గ్రామస్తులు అందరు కలిసి జనగామ డిపో మేనేజర్ స్వాతి ను కలిసి తమ గ్రామం నుండి సికింద్రాబాద్ వెళ్లే ప్రయాణికులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు.మేనేజర్ వెంటనే స్పందించి ఈరోజే బస్సును పంపడం జరిగింది. డిఎం కి గ్రామ ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మల్లవరం వెంకటేశ్వర్ రెడ్డి,కాపర్తి హరిప్రసాద్, శ్రీనివాస్, నల్లగొప్పుల బాలరాజ్, బైరగోని రవి, తిరుపతి,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.